Morning Edition

ఆంధ్రపత్రిక

The Andhra Patrika, Madras. } Regd. No. M. 1118 Vol. 36 No. 75 WEDNESDAY 15th JUNE 1949 వెల ఒకఅణా { Founder: K.NageswaraRao

రామచంద్రపురం తాలూకా రైతు ప్రముఖుని హత్య
3-వ పేజీ

విక్రయంపన్ను బిల్లుపై అసెంబ్లీ చర్చ
5-వ పేజీ

సన్నిహిత దేశాలతో సైనిక ఆర్థిక, ఒడంబడికలకు బర్మా యోచన

పరిశ్రమాభివృద్ధికి ద్రవ్యసహాయం చేయవలసిందిగా మిత్రదేశాలకు ప్రధాని థాకిన్‌నూ విజ్ఞప్తి

రంగూన్, జూన్ 14:— తమతో పాటు ఒకే ప్రయోజనాన్ని కోరుకున్న సన్నిహిత దేశాలతో పరస్పరం లాంఛించే ధక్షిణ, ఆర్థిక ఒడంబడికలు చేసుకోవాలన్న అంశాన్ని బర్మా ప్రభుత్వం సముద్రంగా ఆలోచిస్తున్నదని ప్రధాని థాకిన్‌నూ ఈ వేళ పార్లమెంటులో విజ్ఞప్తి చేశాడు. దేశంలో విప్లవాన్ని అణచటమే కాక బయటనుండి వచ్చే ప్రమాదాలనుండి కూడా దేశాన్ని రక్షించాలని ప్రభుత్వం ప్రయత్నిస్తున్నదని థాకిన్‌నూ అన్నాడు.

"మన దేశానికి స్వాతంత్ర్యం వచ్చి ఏడాది దాటినప్పటికీ అవాంతర సమస్యల్లో అదుపు నేరక్షణ ఒడంబడికలేగాని, ఆర్థిక ఒడంబడిక కానీ మనం ఇతరదేశాలతో ఇంతవరకూ చేసుకోలేదు. ఈ విషయంగా మనం ఎంతో కాలం నిభాయించలేమని విశదపడినది. మనతోపాటు ప్రయోజనాన్ని వాంఛించే దేశాలతో అటువంటి ఒడంబడికలు చేసుకోవలసి ఉన్నది." అని అతడు హెచ్చరించాడు.

కామన్వెల్తు దేశాలకు కృతజ్ఞత

అంతర్యుద్ధ పరిస్థితులను వివరిస్తున్నప్పుడు కామన్వెల్తు దేశాలు చేసిన సాయాన్ని ప్రశంసిస్తూ థాకిన్‌నూ ఈ విషయంగా ప్రస్తావించాడు.

మధ్యకాలంలో అంతర్జాతీయ మనని [illegible] రాజకీయ ఆర్థిక వ్యవస్థ రక్షణలో మనకు కావలసిన నైతిక బలాన్నీ, వస్తు సహాయాన్నీ ఇచ్చిన సింహళం, ఇండియా, పాకిస్థాన్, బ్రిటన్ దేశాలకు నా హృదయ పూర్వక కృతజ్ఞతను వెల్లడిస్తున్నాను మన దేశంలో సత్వరం శాంతి నెలకొల్పటానికి ఈ దేశాలు చేసిన సహాయానికి నేను ఎంతో కృతజ్ఞుణ్ణి

అంతర్యుద్ధ స్థితి

అంతర్యుద్ధంలో గణం గడిచింది. మనలను అతి ఆందోళనలో ముంచిన ఫిబ్రవరి, మార్చి ఏప్రిల్ నెలల పరిస్థితులు మళ్ళీ ఏర్పడే అవకాశ మేమీ లేదు. ప్రస్తుతం దేశంలో జరుగుతున్న ఈ పోరాటం ప్రభుత్వానికి సాధారణ తిరుగుబాటుదార్లకి జరుగుతున్న యుద్ధం కాదు.

4 వ పేజీ చూడుడు

పెద్దపులి బారినుండి పతిని రక్షించుకొన్న సాహసి

కాలికట్, జూన్ 14: ఒకస్త్రీ పెద్దపులి బారిపడిన తనభర్తను సాహసంతో రక్షించుకొన్న ఉదంతం ముకటి ఇక్కడికి 40 మైళ్ళ దూరానఉన్న నీలాంబూరు నుండి తెలియవచ్చింది.

జూన్ 5 న ఒక దంపతులు నీలాంబూరుకు 60 మైళ్లల్లోవున్న ముదక్కాడ్ అడవికి మూలికలు ఏరుకోవడానికి వెళ్ళారట. అకస్మాత్తుగా ఒక పెద్దపులి, వారిమీదికి లంఘించి, పురుషుని పట్టుకొన్నదట. అతడు కొంతసేపు పులితో పోరాడి వళ్ళంతా గాయాలయి పడిపోయాడట. అతనిభార్య సాహసించి ఒక పెద్ద వాసం పుచ్చుకొని పులిని తడపడా బాదడం మొదలుపెట్టిందట. పులి ఆ దెబ్బలబాధ భరింపలేక అతణ్ణి వదిలి పారిపోయిందట. అతడిప్పుడు ప్రమాద స్థితిలో, ఆస్పత్రిలో ఉన్నాడు. (అ. ప్రె.)

నెల్లూరు, జూన్ 13: ఆంధ్రరాష్ట్ర సోషలిస్టుపార్టీ, జరుగబోవు జిల్లాబోర్డు ఎన్నికలలో పోటీచేయడానికి నిశ్చయించినట్లు రూఢిగా తెలియవచ్చినది.

పశ్చిమబెంగాల్ శాసనసభకు శరచ్చంద్రబోస్ ఎన్నిక

13 వేల ఓట్లతేడాతో కాంగ్రెస్ అభ్యర్థి ఓటమి: ముగ్గురిడిపాజిట్లు నష్టం

శరత్ బోస్ విజయమునకు వామపక్షాల హర్షము

కలకత్తా, జూను 14: దక్షిణ కలకత్తాలో పశ్చిమబెంగాలు అసెంబ్లీ సభ్యత్వస్థానమునకై జరిగిన ఉప ఎన్నికయందు శరచ్చంద్రబోసుగారు అత్యధికసంఖ్యాక వోట్లతో గెల్చాయిరి. సుభాషుచంద్రబోసుగారికిని, శరచ్చంద్రబోసుగారికిని అన్నగారైన సతీశచంద్రబోసుగారు మరణించుటవల్ల బెంగాలు అసెంబ్లీలో ఏర్పడినసభ్యత్వస్థానపు ఖాళీ భర్తీచేయు నిమిత్తము యీ ఉపఎన్నిక జరిగెను. ఈ ఎన్నికయందు కాంగ్రెసు అభ్యర్థిగా నిలువబడి పోటీచేసిన సురేశచంద్రదాసుగారికి 5,760 వోట్లు మాత్రమే వచ్చెను. శరచ్చంద్రబోసుగారికి 19,030 వోట్లు వచ్చెను.

శరచ్చంద్రబోసుగారు సోషలిస్టురిపబ్లికను పార్టీ తరఫున అభ్యర్థిగా నిలువబడిరి. ఈ పార్టీకి వారే ప్రతిష్ఠాపకులను అధ్యక్షులను అయియున్నారు.

వీరిద్దరును గాక డెమోక్రటిక్ వాన్‌గార్డుపార్టీ అభ్యర్థి దిలీప కుమారచౌదరి గారికి 81 వోట్లున్ను ఏ పార్టీ తరఫునయున్నుగాక స్వతంత్రంగా నిలువబడిన యస్. పి. రాయిగారికి 13 వోట్లున్ను వచ్చెను. తన అభ్యర్థిత్వమును ఆఖరు క్షణమందు ఉపసంహరించుకొని నటువంటి యస్. యం. భట్టాచార్యగారికి 12 వోటు వచ్చెను ఈ చివరి ముగ్గురున్ను తమ డిపాజిట్లు మొత్తములను కూడ గోల్పోయిరి. వోటింగు గత శనివారం జరిగెను. ఎన్నికల ఫలితం నేటి సాయంకాలము 7-15 గం॥ లకు ప్రకటింపబడెను. నేడుదయము 10 గం॥ నుండి వోట్లు లెక్కింపబడెను. 28 వేల వోట్లు కాగితాలు లెక్కింపబడెను. శరచ్చంద్రబోసుగారి అభిమాన పక్షములోని వారు వందలకొలది డాల్‌హౌసీ ఇన్‌స్టిట్యూట్ వెలుపల నిలువబడి యుండిరి. విజయవార్త విన గానే జయజయ ధ్వనములు చేసిరి. ఉదయము నుండియు జనసమూహములు చేరును ఎలెక్ట్రిక్ తీగల స్తంభములవద్దనే స్లోగనుధారములు ఏర్పాటుచేసికొని చాలా మంది ఉపన్యాసములు చెప్పిరి. ఈ ప్రాంతాలలో సభలు జరుగరాదనెడి 144 సెక్షనులలో ఉండినప్పటికి ఆ ఉత్తరువును ధిక్కరిస్తు సభలుచేసిరి. కాని పోలీసువారు బోక్యం కలుగజేసికొనలేదు.

అ. భా. ఫార్వర్డు బ్లాకు ప్రధాన కార్యదర్శి ఆర్. యస్. రాయికరగారు నాగపూరునుండి యిట్లు ప్రకటించిరి.

ఈ విజయము బెంగాలు రాష్ట్రమునకే సంబంధించిన విజయం కాదు. నేడు బెంగాలు ఏ అభిప్రాయ ధోరణిని సూచించినదో రేపు యావద్భారతదేశం అట్టి అభిప్రాయధోరణినే వెల్లడించును ఇదట నేడు కాంగ్రెసు అభ్యర్థి ఓడెను. అదే విధంగా భారతదేశమంతటను కాంగ్రెసు అభ్యర్థులు ఓడగలరు.

దక్షిణ కలకత్తాలోని ఎన్నికల సందర్భములో ఇదటకు (కలకత్తాకు) వచ్చిన కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి కళా వంకట్రావుగారు తిరిగి ఢిల్లీకి నేటిరాత్రి వెళ్లిరి. వంకట్రావుగారు జూను 8 తేదీని ఇదటకు విచ్చేసిరి. పశ్చిమ బెంగాలురాష్ట్ర కాంగ్రెసు కమిటీ మీటింగునకు హాజ

(4-వ పేజీ చూడుడు)

బియ్యం ధర తగ్గును

మదరాసు, జూన్ 14: "బియ్యం ధర యింకముందు తగ్గవచ్చును. బియ్యం వ్యాపారంలో మణుగునకు 0-12-0 చొ॥న విధించుచున్న సర్‌ఛార్జి జూను 15-వ తేదీనండి ప్రభుత్వంవారు 0-6-0 లకు తగ్గించిరి. కనుక బియ్యం ధర తగ్గవచ్చును. ఏ పేదవారికారకై సభ్యులంతాఆదుర్దా పడుచున్నారో ఆ పేదవారికి యిది సౌకర్యంగా నుండగలదు."

అని ఆర్థికమంత్రి గోపాలరెడ్డి గారు నేడు సాయంకాలం అన్నుకాలపన్ను చర్చకుబదులు చెబుతూ అసెంబ్లీలో ప్రకటించిరి.

మద్రాసు మంత్రులపై ఫిర్యాదుల విచారణ ప్రారంభం

కాంగ్రెస్ కార్యదర్శికి ప్రముఖులవాజ్మూలములు

ప్రకాశంగారిపైనూకలవీర్రాఘవయ్యగారిఆరోపణ

చెన్నపట్నం, జూను 14: శ్రీశంకర్‌రావ్ దేవ్‌గారు గతరాత్రి ప్రధాని కుమారస్వామిరాజాగారితో సంప్రదించిరి. రాత్రి నీలం సంజీవరెడ్డిగారు ప్రభుత్వ అతిథి గృహమునకువచ్చి మాటలాడిరి. నేడు ఉదయము కరంత్, కాళేశ్వరరావుగారలు మాటలాడిరి. గొట్టిపాటి బ్రహ్మయ్యగారు తమపై నారోపణలకు సమాధానమిచ్చిరి.

శంకరావ్ దేవ్ గారు నేటి ఉదయము కాంగ్రెసు అధ్యక్షులు పట్టాభి సీతారామయ్యగారిని చూచివచ్చిరి. కరంతు, కాళేశ్వర్రావుగారలు శంకర్రావుగారిని చూచి ఆరోపణలకు మంత్రులు ఏమి సమాధానము లిచ్చిరో ప్రతులు తమకు ఇప్పించవలెనని కోరగా శంకర్రావుగారు అంగీకరించిరనియు నేటి మధ్యాహ్నము తిరిగి వారు శంకరరావుగారిని మా చెదరనియు తెలియుచున్నది.

బ్రహ్మయ్యగారి సాక్ష్యం

శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్యగారు శంకర్రావు దేవ్‌గారికి తమపై ఆరోపణలను గూర్చి ఒక విజ్ఞప్తిని సమర్పించిరి. చిట్టిగారు, తాము, బినామీ వ్యవహారముగా 65 మంది పేర 120 టన్నుల ఇనుము పర్మిట్లు సంపాదించిన మాట సత్యదూరమనియు, జైహింద్ టాకీస్ నిర్మాణమునిమిత్తం ఈశ్వర వెంకటేశ్వర్లు గారికి 3 టన్నులు ఇనుం పర్మిటు ఇప్పించితిమనియు, ఆ హాలును సీతారామరెడ్డిగారు ప్రారంభోత్సవము సలిపిరనియు, తాము అధ్యక్షత వహించితిమనియు తెలిపిరి. అంతకు మించి తాము ఏమియు ఎరుగమని దైవసాక్షియము చూచి చెప్పుచున్నామనియు తెలిపినటుల తెలియుచున్నది.

శ్రీ కూర్మయ్యగారి సాక్ష్యం

మాజీమంత్రి చేముల కూర్మయ్యగారు భార్యపేరిట సెలసెలా సిమెంటు పర్మిట్లు సంపాదించి, దొంగమార్కెటులో అమ్మించిరనియు, కూర్మయ్యగారి మేనమామలైన తిరుమలయ్య, మాతంగి రుద్రాక్షుడు మరి 15 గురిపేరిట పర్మిట్లు ఇప్పించారనియు శాసనసభ్యుల ఆరోపణలలో తెలుపబడెను. శ్రీ కూర్మయ్యగారు వ్రాతపూర్వకమైన సమాధాన మిచ్చుచూ తన భార్యా బ్యామలాదేవిగారు అంజనాదేవి హాస్టలుకు గౌరవ కార్యదర్శిగా 60 టన్నుల సిమెంటుకు పర్మిటు పొందినదనియు, హాస్టలు నిర్మాణమునకు దాన్ని వినియోగించినారనియు, తిరుమలయ్యరు ద్రాక్షుడు తన మేనమామలు కారనియు, తాము సహాయము చేసిన ఆరువేలమంది హరిజనులపేర్లు చెప్పవలసి వుండునని యు, పైవారిద్దరకు పర్మిట్లు వున్నాయో లేకో తమకు తెలియదనియు, తాను ఎంతవరకు పర్మిట్లు ఇప్పించినదీ అధికారరీత్యా తెలుసుకోవలసినదని తెలిపిరి. శ్రీ కూర్మయ్యగారు నేటి మధ్యాహ్నము శంకర్రావుగారిని చూచి తమ సమాధానములకు వివరములు

4వ పేజీ చూడుడు

పశ్చిమ బెంగాల్ కాంగ్రెస్ కార్యవర్గ పదచ్యుతి

సురేశచంద్రబెనర్జీస్థానేఅధ్యక్షుడుగా సురేంద్ర మోహన్ ఘోష్ ఎన్నిక

పశ్చిమ బెంగాలు మంత్రులపై ప్రజల దౌర్జన్యం

కలకత్తా, జూన్ 14: బెంగాల్ విభజనకు పూర్వం రాష్ట్రకాంగ్రెస్ అధ్యక్షుడుగా ఉన్న సురేంద్రమోహన్‌ఘోష్ ఈ వేళ పశ్చిమబెంగాల్ రాష్ట్రకాంగ్రెసు సంఘాధ్యక్షుడగా నేడిక్కడ జరిగిన రాష్ట్రకాంగ్రెసు సంఘ సమావేశంలో ఎన్నుకోబడ్డాడు. ఇదివరకు పశ్చిమ బెంగాల్ ప్రభుత్వంలో మంత్రిగా పనిచేసిన చారుచంద్ర భండారీ కార్యదర్శిగా ఎన్నుకోబడ్డాడు. కార్యకర్త సభ్యులను నియమించే అధికారం కొత్త అధ్యక్షుడికి ఇవ్వబడినది.

కాంగ్రెస్ సంస్థాగత క్షేమం కొరకు ప్రస్తుత కార్యవర్గాన్ని రద్దుచేసి కొత్తదాన్ని ఎన్నుకోవాలని రాష్ట్ర కాంగ్రెసు సభ్యులు 107 మంది కిందటి నెల కోరటంగల్ల ఈ సమావేశం

4-వ పేజీ చూడుడు.

వరంగల్లు, నల్లగొండ జిల్లాలకు ప్రత్యేక మిలిటరీ పరిపాలన

వర్షాకాలంలో కమ్యూనిస్టులు విజృంభిస్తే అణచటానికి ఏర్పాట్లు

(స్వకీయ విలేఖరి)

ఖమ్మంమెట్టు, జూన్ 13: వరంగల్లు, నల్లగొండజిల్లాలు రెండింటినీ ఇప్పటిలాగే కాకుండా ఒక మిలిటరీ బ్రిగేడీరు పరిపాలనక్రింద ఉంచుతారని అనుకొంటున్నారు. వర్షాకాలం సమీపించడంచేత కమ్యూనిస్టులు అరాజక చర్యలు తీవ్రంగా సాగిస్తారేమోనన్న ఉద్దేశంతో ఈ ఏర్పాటు చేస్తారని భావిస్తున్నారు. ఈ ఏర్పాటు జరిగితే ప్రస్తుతం ఉన్న యూనియన్ పోలీసు అధికారులంతా మిలిటరీ ఆధ్వర్యాన పని చేస్తారని అనుకొంటున్నారు.

తాత్కాలిక జైలు ఎత్తివేత

ఖమ్మంమెట్టు, జూన్, 12: నల్లగొండ వరంగల్లు జిల్లాలలో కమ్యూనిస్టుల అరాజకచర్యలవల్ల లోగడ ఇక్కడ స్థాపించబడ్డ తాత్కాలిక జైలును ఈ 10 వ తేదీన ఎత్తివేశారు. ఇరవైదినాల క్రితం ఐదు వందలమంది ఖైదీలను జాల్నా సెంట్రల్ జైలుకు పంపినారు. నేడు స్పెషల్ రైలులో సుమారు వేయిమంది ఖైదీలను జైలు సిబ్బందిని యిక్కడినుంచిపంపారు. ఖైదీలను గుల్బర్గా జైలుకు మార్చినట్లు తెలుస్తున్నది. చుట్టుప్రక్కలనుండి పెద్దమంది కేదీలోవున్న తమ బంధువులను ఖైదీలను చూడటానికివచ్చారు. స్టేషన్‌లో పడిపోను వందలమందికి పైగా ప్రజలు ఖైదీలను చూడటానికివచ్చారు.

అంతర్జాతీయ కార్మిక మహాసభ

వ్యవసాయ ప్రధానరాజ్యములయెడ నిర్లక్ష్య భావం

జినీవా, జూన్ 14: జినీవాలో అంతర్జాతీయ కార్మికసంఘ మహాసభయందు 61 రాజ్యాల ప్రతినిధుల సమావేశమైరి. నేటి సమావేశమందు ఇండియాలోని కార్మికుల ప్రతినిధిగా ఆసభకువెళ్లిన డా॥ సురేశచంద్ర బానర్జీగారి రిట్లు సభలో వాదించిరి.

ఆసియాఖండరాజ్యాల యెడల నిర్లక్ష్య భావము యీ సభవారిచే చూపబడుచున్నది. యంత్రపరిశ్రమాభివృద్ధి గల రాజ్యాలనే శ్రద్ధగా అభిమానించుచున్నారేకాని, వ్యవసాయ ప్రధాన జీవనం గల రాజ్యములను కాదు అని చెప్పిరి. అందుల్లయీ అంతర్జాతీయ కార్మిక మహాసభ యూరోపియను రాజ్యాలకు ఎక్కువ సాయము చేయుచున్నదనే భావం ఇండియాలో కలదు. అంతర్జాతీయ కార్మిక మహాసభ ఇకముందైనను వెనకబడియున్న దేశాలలోని ప్రజలకు ఎక్కువ సహాయం చేయవలసియున్నది.

గోవాలో పోర్చుగీసు సైన్యాల సమీకరణ

కార్వార్, జూన్ 14: బయటినుంచి ఆదనపు సేనలను తెప్పించుకొంటూ, గోవాలో పోర్చుగీసు ప్రభుత్వంలో సైనికబలాన్ని క్రమేణా పెంపొందించుకొంటున్నట్లు, అక్కడినుంచి, యిప్పుడు వచ్చిన ప్రజలు చెప్పే సమాచారాన్ని పట్టి తెలుస్తున్నది.

పోర్చుగీసు ప్రభుత్వం స్వసైనిక శక్తిని పెంపొందించుకొనుట, ప్రజలలో కొంత ఆందోళనకు కారణమైందనికూడా తెలుస్తున్నది.

డమాస్కస్, జూన్ 14: సిరియా, ఇజ్రాయిల్ ప్రభుత్వాలకు జరుగుతున్న సంధిసంధి సంప్రదింపులు భగ్నమైనవనీ, జెరూసలేమ్ ప్రాంతంలో యూరులు రోడ్స్ ఒడంబడికకు భగ్నంగా ప్రవర్తించడమే ఇందుకు కారణమనీ సిరియా అధికారులు ప్రకటించారు.

ఫార్మోజా రక్షణ: అమెరికాకు చాంగ్ కైషేక్ విజ్ఞప్తి

లండను, జూన్ 14: ఫార్మోజారక్షణ ఆర్థిక పరిస్థితులను బలీయంచేయడానికి జనరలిస్మో చాంగ్ కైషేక్ అమెరికన్ విభేదాంగశాఖ వారిని సైనిక, ధనసహాయం అడిగినట్లు తెలుస్తున్నది.

చైనీస్‌కమ్యూనిస్టుల ప్రకటన

టోక్యో, జూన్ 14: "పైవారు యీ వరకూ విముక్తిపొందిన మరుక్షణం ఫార్మోజాను కూడా విముక్తం చేస్తా"మని పీపింగ్‌లోని కమ్యూనిస్టులేడియో ఇవ్వాళ ప్రకటించింది. ఇది టోక్యోలో వినబడినది.

ముందుముందు చైనామీదకు దండెత్తడానికి వీలుగా అమెరికా ఫార్మోజాను ఇప్పటినుంచే తన మిలిటరీ స్థావరంగా జేసికొంటున్నదని, ఈ ద్వీపవాసులు తమ స్వాతంత్ర్యంకోసమై చైనీస్ కమ్యూనిస్టులకు తప్పక తోడ్పడతారనీకూడా పీపింగ్ రేడియో అన్నది.

ఆర్థిక మంత్రి డా॥ మతాయ్ బ్రిటన్ నుంచి తిరిగివచ్చిన తర్వాత జులై 7 తేదీ ప్రాంతంలో ఆర్థికశాఖా కార్యదర్శి కే. ఆర్. కె. వినన్ లండన్, వాషింగ్టన్‌లకు వెళ్లి అక్కడి ద్రవ్యకంట్రోలు విభాగాలను పరిశీలించబోతున్నాడు.

ప్రకటన

ది హిందూస్థాన్ కన్‌స్ట్రక్షన్ కంపెనీ, న్యూషిప్ యార్డు వర్క్స్, విశాఖపట్నం

విశాఖపట్నం హిందూస్తాన్ కన్‌స్ట్రక్షన్ కంపెనీ కార్మికులకు

ఇందువలన తెలియచేయున దేమనగా, విశాఖపట్నంలోవున్న మిస్సర్స్ సిండియా స్టీము నావిగేషను కంపెనీవారు ఈ కంపెనీవారికి యిచ్చిన కంట్రాక్టు పనులు పూర్తి అయినందున, విశాఖపట్నం సిండియా స్టీము నావిగేషను కంపెనీవారు, వారి న్యూషిప్పు యార్డులో యీ కంపెనీవారిని వర్క్సు క్లోజుచేయమని వుత్తరం యిచ్చినందున యీ కంపెనీ కార్మికుల పనులు యింక అవసరంలేదు గనుక యీ కంపెనీలో న్యూషిప్పు యార్డు, విశాఖపట్నంలో పనిచేయుచున్న కార్మికులందరూ తే 1-7-49 దీ నుండి యింక వారు పనులు చేయ అవసరంలేదు. వారి పనులు యీ కంపెనీవారు తే 1-7-49 దీ లగాయతు ముగింపు చేయుచు అంతము చేయుచున్నారు. గనుక యిదియే అందు విషయమై నోటీసుక్రింద భావించవలెను.

గనుక తే 30-6-49 దీ వరకు యీ కంపెనీ కార్మికులకు రావలసిన రోజువారి వేతనములు కార్మికులు తే 30-6-49 దీన, కంపెనీవారి పే ఆఫీసుకు వచ్చి పూర్తి పరిష్కారంక్రింద పుచ్చుకోవలయును.

కార్మికులు తే 27-6-1949 దీ లోగా, వారికి రావలసిన వేతనములు ఏరోజునైనా పుచ్చుకోవాలని వుద్దేశమున్నయెడల, వారి వుద్దేశము యీ కంపెనీవారికి ఆ రోజుకు ఇరవైనాలుగు గంటలు ముందు వ్రాతమూలముగా తెలియపర్చవలెను.

యిప్పుడు జరుగబోయే విజయవాడ యిండస్ట్రియల్ ట్రిబ్యునల్ వారిచ్చే యవార్డు ప్రకారం కార్మికులకు తే 30-6-1949 దీ వరకు మాత్రమే యివ్వవలసిన సొమ్ము ఏదయినా వుంటే అది కార్మికులకు యిచ్చుటకు అభ్యంతరము ఉండదు.

విశాఖపట్నం న్యూషిప్పు యార్డు వర్క్సు, హిందూస్థాన్ కన్‌స్ట్రక్షన్ కంపెనీ లిమిటెడ్ వారి తరఫున,

M. D. జాంబేకర్
యింజనీర్ యిన్‌చార్జి.

ఆంధ్ర ప్రకటనలు

స్వతంత్ర బ్లాక్ మేకింగ్ కంపెని

(స్వతంత్ర బ్లాక్ ఫౌండ్రీ వారి ఆఫీసు ప్రక్కన)
20/390. ఏలూరు రోడ్,
బకింగ్‌హామ్ పేట (P O), విజయవాడ.

నేటినుండి ఆధునిక పరికరములతో ప్రారంభించబడును. హాఫ్‌టోన్ & లైన్ బ్లాక్సు, సినిమా స్లైడ్సు, బ్రాస్ లైన్ బోర్డ్సు, రబ్బరు స్టాంప్సు, కలరు బ్లాక్సు వగైరాలు సకాలంలో తయారుచేసి యివ్వగలము. మా ప్రత్యేకతను ఒకసారి పరీక్షించండి.

వివరములకు పై అడ్రసుకు వ్రాయండి.

Publicity Arts.

గంటల పంచాంగం

విరోధి సం॥ జ్యేష్ఠ బు॥ పంచమి

బు॥ పంచమి జూన్ 15 బుధవారము

బు॥ పంచమి రా 1-7 త్రి ప 9-55 వర్జ్యం ప 2-14 ల 8-58 కు.

1949 సం॥ జూన్ 16 గురువారము

గురు॥ షష్ఠి రా 2-42 భ ప 11-47 వర్జ్యం రా 7-43 ల 9-28 కు.

ఆంధ్రపత్రిక

విరోధి సం॥ జ్యేష్ఠ బు॥ పంచమి

బుధవారం

రాష్ట్రప్రభుత్వ పన్ను విధానం

రాష్ట్రప్రభుత్వ పన్ను విధానము ఒకపద్ధతిని అనుసరించిగాని, ఆర్థిక సిద్ధాంతముల ననుసరించిగాని నిర్ణయమగుటలేదని ఆర్థిక మంత్రి ప్రసంగములే ఎప్పటికపుడు స్పష్టము చేయుచున్నవి. రాష్ట్రప్రభుత్వపు ఖర్చులు ఆదాయమును మించియుండుట యుద్ధానంతర మేర్పడిన అసాధారణ పరిస్థితులలో సహజమే. ఖర్చులను తగ్గించుకొని, రాగల ఆదాయముతో సరిపెట్టుకొనుటకు ప్రయత్నింపక పోవుట అధికారము నందున్నవారి స్వభావము. పెట్టుబడి ఖర్చులకు నిత్యాదాయము నుండిగాక ప్రత్యేక నిధులద్వారా గాని లేక, ఋణములద్వారాగాని ధనమును సేకరించుట స్వయమైన మార్గము. కేంద్రప్రభుత్వమే జాతి అభ్యుదయ పథకములకు ఋణములు "వసూలు" చేయలేకుండెను. కేంద్ర ఆర్థికమంత్రి పారిశ్రామికులకు, పెట్టుబడిదారులకు విశేష సౌకర్యములు కల్గించియు, ప్రత్యక్ష పన్నుభారము తగ్గించియు, ద్రవ్య సేకరణలో వారి సహకారమును పొందజాలకుండెను. కేంద్రప్రభుత్వము కోరిన ఋణము లేవియు—పూర్వపు ఋణములను తీర్చిన అనంతరముకూడ—లభింపలేదు. ఆ కారణముగ ధనికవర్గములను వదలి ప్రభుత్వము మధ్యతరగతివారి నుండి ధనమును వసూలుచేయ నారంభించెను.

నేషనల్ సేవింగ్స్ సర్టిఫికెట్లు మధ్యతరగతి వారివద్ద ఆపత్కాలముకొరకు ఉంచుకొనిన కొద్ది మొత్తములను రాబట్టుటకు ఉపయోగపడుచున్నవి. అంతటితో తృప్తిచెందక, సామాన్య ప్రజలు వాడుకొను ప్రధాన, అవసర వస్తువులపై పరోక్షపు పన్నులను అధికముచేసి వారి జీవితమును దుర్భర మొనర్చుచుండి. ఇన్ని రకములైన పన్నులవలన మధ్యతరగతివారి, సామాన్య ప్రజల ఆర్థికస్థితి ఏ విధముగ తారుమారగుచున్నదో విచారింపక రాష్ట్రప్రభుత్వము, ఆ నర్గములపైననే మరికొన్ని పన్నులను విధించుచున్నది. అర్థికమంత్రి శ్రీ శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారు, సినిమా ప్రదర్శనలపై పన్ను విధింపును సమర్థించుచు, "శాసనసభ సభ్యుడు ఒక్కడు కూడ సినిమాలవారు ఈ పన్నును చెల్లింపలేరు" అని ఋజువు చేయలేదని వాదించిరి. సినిమా ప్రదర్శనలు ఈ పన్ను విధింపును తమ ఆదాయమును తెలిపిరి. మా జిల్లా సభ్యులు తరఫున శాసనసభ్యుడు ఎన్నైన సభ్యులు ఈ పన్నుదడ్డుకొన్నారు. అయినను ఏమి ఈ పన్నుదడ్డు విరమించలేదు. ఇదే విధముగ ఇతర పన్నుల విషయమున, ఆ పన్నులను భరింపవలసినవారు ప్రభుత్వమునకు విజ్ఞాపనలు చేసిరి. తాము ఈ పన్ను భారమును భరింపజాలమని చెప్పుకొనిరి. ఆర్థికమంత్రి తన విధానము నేమైన మార్చుకొనెనా? అట్టి ఆర్థికమంత్రి సినిమా ప్రదర్శకులు ఈ పన్నును చెల్లింపలేరని ఎవ్వరు నిరూపించలేదని ఆక్షేపించుటలో ఏమి ఔచిత్యము గలదు?

విక్రయము పన్నుపేరిట వ్యాపారముచేయువారు వస్తువులను కొనువారివద్దనుండి వసూలుచేయుచుండగా ఆ అక్రమమును ప్రభుత్వము నివారింపలేక పోయెను. వర్తకులు రైతులనుండి ధాన్యమును కొనునపుడు, వారివద్దనుండి అమ్మకపు పన్నును ఏ సూలు పరచి, తిరిగి అదే ధాన్యమును మరొకరికి విక్రయించునపుడు తిరిగి కొనువారి నుండి విక్రయముపన్నును వసూలు చేయుటను హర్షించిన ప్రభుత్వము పన్నువిధానము ఎన్నటికిని ప్రజామోదమును పొందజాలదు. విక్రయము పన్నువిషయమున ఒక్క వార్తా పత్రికలు మాత్రమే ఈ చట్ట సదుద్దేశ్యములకు తగ్గట్టుగ ఆ పన్నును పారకులనుండి రాబట్టుటానక, తామె భరించుచుండెను. ఈ పన్నునుండి వార్తాపత్రికలను మినహాయించుట సబబు అని పత్రికలవారు చేసిన విజ్ఞాపనములను రాష్ట్రప్రభుత్వము లక్ష్యము చేసెను. అంతటితో తృప్తిచెందక తిరిగి పత్రికలలోని ప్రకటనలపై క్రొత్త పన్నును విధించుటకు పూనుకొనెను. ఇది క్రొత్తపన్ను గాదని, యదార్థమునకు ఇది అమ్మకముపన్ను విస్తరణేనని ఆర్థిక మంత్రి ఒక సందర్భమున వాదించెను. పత్రికలవారు తమ పత్రికలందలి స్థలమును ప్రకటనదారులకు విక్రయించుచుండిరని, అట్టి విక్రయముపైననే ఈ పన్ను అని వీరు సమర్థింప యత్నించిరి. ఆ వాదమునుబట్టి ఈ పన్నును పత్రికలవారు ప్రకటనదారులనుండి రాబట్టుకొనవచ్చునని తెలిపిరి. పన్ను సమర్థనముకంటెను వికృతముగ నున్నది ఈసూచన.

ఇదివరకే ప్రభుత్వము పత్రికలలో ప్రకటనల విస్తీర్ణమును పరిమితము చేసియుండెను. అందువలన కొన్ని పత్రికలకు కొంత ఆదాయము తగ్గియుండెను. అనేక పత్రికలు ప్రకటనలవల్లను, సంచికల విక్రయమువలనను వచ్చు ఆదాయముతో నిలచియుండలేక పోవుచున్నవి. ప్రభుత్వ ఎగుమతి దిగుమతి విధానమువలన కూడ విదేశీవస్తువుల ప్రకటనలు పూర్వపు కంటె తగ్గిపోయెను. యుద్ధకాలపు ప్రకటనల ఆదాయముతో చూచిన, ఇప్పటి ఆదాయము తక్కువగనే యుండును. ప్రజలు పన్నుభరింపగల సమయముననే పన్ను వసూలు చేయవలెనను అర్థికమంత్రి వాదము పత్రికలవిషయమున అసలు వర్తింపదు.

ప్రజల కొనుగోలుశక్తి హెచ్చినగాని వస్తువుల విక్రయమునకు లనుకూలమగు స్థితి ఏర్పడదు. అట్టి స్థితి ఏర్పడినగాని పారిశ్రామికులు, వ్యాపారస్థులు తమ వస్తువులగురించి విశేషముగ ప్రకటనలు చేసి ప్రచారము చేయజాలరు. ప్రజల కొనుగోలుశక్తి వృద్ధి చేయుటకు రాష్ట్రప్రభుత్వము ఈ వరకు ఏమియు చేయలేదు. గ్రామములందు ప్రజకు ఉచిత విద్య, వైద్యసౌకర్యములు లేవు. నిత్యావసరతను తొలగించి ప్రతి ఒక్కరికి వృత్తిని కల్గించుటకు ఈ ప్రభుత్వము ఏమియు చేయలేదు విక్రయము, వినోదము పన్నులద్వారా 1404 లక్షల రూపాయలను 1948-49 సంవత్సరమున ఆర్జించియుండెను. 1939-40 సంవత్సరములో విక్రయ పన్నుద్వారా 33 లక్షల రూపాయలు మాత్రమె లభించినప్పటి పరిస్థితికి 1944-45 వ సంవత్సరములో వినోదపు పన్ను 28 లక్షల రూపాయలు మాత్రమె లభించినప్పటి పరిస్థితులకు 1948-49 లో అమ్మకపు పన్నువలన 1302 లక్షలు, వినోదపు పన్నువలన 102.2 లక్షలు రూపాయలు ప్రభుత్వమునకు లభించుచున్నప్పటి పరిస్థితులకు వ్యత్యాసమేమియు కన్పించుటలేదు. యదార్థమునకు 1939-40 సంవత్సరములోనే పరిస్థితులు ఎక్కువ తృప్తికరముగ నున్నవి. ప్రభుత్వ స్థితి మాత్రము 1939-40 కంటే 1948-49 సంవత్సరములోనే క్లిష్టముగనున్నది. ఆ కాలమున ప్రభుత్వమునకు తక్కువవడ్డీపై ఎంత ఋణమైనను లభించుచుండెడిది. నేడు ఎంత ఎక్కువ వడ్డీకైనను ప్రభుత్వమునకు ఋణము దొరకుటలేదు. కనుకనె తన పరపతి రహస్యమును బట్టబయలుకానుండ చేసుకొనుటకు చెన్నరాష్ట్ర ప్రభుత్వము పెట్టుబడిపనులకు సామాన్యాదాయము నుండి వ్యయము చేయనలసివచ్చెను. ద్రవ్యోల్బణ ప్రమాద నివారణకు, అర్థిక పన్నులు తగిన సాధనము గాదు. కేంద్రప్రభుత్వ ఆర్థిక మంత్రియె ధనము బహుకొద్దిమంది పరమైస్తంభించిపోయెనని అంగీకరించెను. సామాన్యప్రజలవద్ద వారి నిత్యావసరములను తీర్చుకొనుటకే తగినంత ధనములేదని అంగీకరించిరి. అయినను రాష్ట్ర ఆర్థికమంత్రి మాత్రము సామాన్య ప్రజల నుండియె 4 కోట్ల రూపాయలను సేకరింపదలచెను.

రాష్ట్రమునందలి ప్రజలు ప్రతి ఒక్కరు సంవత్సరమునకు అదనముగ సగటున ఒక్క రూపాయి చెల్లించిన ఈ లోటు తీరిపోగలదని ఆర్థికమంత్రి అభిప్రాయమై యుండవచ్చును. కాని అట్టి పద్ధతి ఆర్థిక శాస్త్రసూత్రములకు విరుద్ధము. సినిమా ప్రదర్శనలపై పన్ని విధింపు విషయమున వీరి వైఖరి ఇంచుమించు ఇదేవిధముగనున్నది. ప్రదర్శనకు యజమానులు ఐదు రూపాయలు చెల్లింపలేరా యను ప్రశ్న ఇట్టి మనస్తత్వమునె వెల్లడించుచున్నది కాని వీరు చెల్లింపవలసిన ఇతరపన్నులవిషయమును విచారింపవలసిన అవసరము లేదా? ఆర్థికమంత్రి ఇదే విధానమును అనుసరించిన రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ త్వరలోనే తారుమారై పోగలదు. అట్టి ప్రమాదమేర్పడుటకు పూర్వమే కేంద్రప్రభుత్వము ప్రమేయము కల్గించుకొని ఈ పరిణామమును నివారింపవలసియుండును.

న్యూ ఫౌండ్‌లాండ్ ప్రధాని అరెస్టుకై పిటిషన్

సెంట్ జాన్స్, జూన్ 13. ఎన్నికల సంబంధంలో పోలర్లను బెదరించిలంచం తీసుకోడానికి ప్రయత్నిస్తున్నాడన్న నేరంకింద న్యూఫౌండ్‌లాండ్ ప్రధాని జోసెఫ్ స్మాల్‌వుడ్‌ను తక్షణమే అరెస్టు చేయవలెనని పార్లమెంటు ఎన్నికలలో అభ్యర్థిగా నిలబడ్డ లిబరల్ అనే అభ్యర్థి గవర్నర్ కోర్టులో పిటిషన్ దాఖలు చేసెను.

పిటిషనరు తన గ్రామ ఇదివరదాకా మేస్ట్రీగ్స్‌వోర్త్ జిల్లాగా పనిచేసి ఇక్కడకు తన్ను రాజీనామా ఇచ్చి ప్రధాని ఉపఎన్నికలో బలాత్కారంగా రాజీనామా పెట్టించాడని పిటిషన్ ప్రకటించెను.

తెలంగాణాలో కాంగ్రెస్ కార్యకర్తల అరెస్టులకు హేతువు

ఒక ప్రముఖ కాంగ్రెస్ కార్యకర్త అభిప్రాయం

వరంగల్, జూన్ 10 ఈమధ్య తెలంగాణా కాంగ్రెసు కార్యకర్తలు అనేకమంది అరెస్టు అగుటనుగూర్చి ఒకప్రముఖ కాంగ్రెసు కార్యకర్త విచారించగా యీ విధంగా చెప్పారు: "కార్యకర్తలకు స్థానికాధికారులకు మధ్యగల విభేదాలు, మరికొన్ని ప్రాంతాల్లో దేశముఖ్‌లు ఆరోపించిన నేరాలు మరికొన్నిచోట్ల తమకు వ్యతిరేకులైన కార్యకర్తలపై కాంగ్రెసువారే ఫిర్యాదులు చేయటం ఇవే ఈ అరెస్టులకు కారణాలు. నల్లగొండజిల్లాలో కోదాటి నారాయణరావు, కానా, పెనుగొండ వెంకటరెడ్డిగార్ల అరెస్టులు కేవలం మురా రాజకీయాలమూలానే జరిగినవి. రాబోవు కాంగ్రెసు ఎన్నికలలో తమకు వ్యతిరేకముగా ఓటుచేసేవారిని యీ విధంగా బెదరించేందుకు కూడా యీ అరెస్టులు ప్రోత్సహింపబడుచున్నవి."

మాడపాటి రామచంద్రరావు, బొమ్మకంటి సత్యనారాయణరావు, హయగ్రీవాచారి మొదలగు కాంగ్రెసు ప్రముఖులు మానకోట తాలూకాలో అరెస్టు గావింపబడిన తీగల ఘజంగరావుగారి విడుదలను గూర్చి జిల్లాసివిల్ అడ్మినిస్ట్రేటర్‌గారితో ప్రసంగించారని తెలుస్తున్నది.

సప్లయిశాఖ సభ్యునిరాక

సంస్థాన సప్లయిశాఖాసభ్యుడు కృష్ణారావుగారు ఇచ్చటికి వచ్చిరి. స్థానిక "రిటైల్ క్లాత్" మర్చంట్సు అసోసియేషన్‌వారు ఒక మెమోరాండం అందచేశారు. నిష్పక్షపాతమైన కమిటీద్వారా చిల్లరవర్తకులకు - ఆయాపట్టణ గ్రామ జనాభా ననుసరించి ప్రజల కిష్టమైన నూనెలను అందచేసే ఏర్పాట్లు గావింపబడిన యెడల బ్లాక్‌మార్కెటు, అధికధరలఅమ్మకము మొదలగు దొంగవ్యాపారం నిర్మూలించుట సులభమగునని వారు అందులో సూచించిరి.

చేనేతబట్టలు అనే పేరుతో పర్మిషన్ పొంది మిల్లుబట్టలను యితర ప్రాంతాలకు ఎగుమతి అగుచున్న నాలుగుజేళ్ళబట్ట పట్టుబడినది.

కానా, వెంకటరెడ్డి గార్ల విడుదల

ఖమ్మంపెట్టు, జూన్ 10: సూర్యాపేట తాలూకా పేరుమట్లలో రాజకీయ శిక్షణ తరగతులు నిర్వహించుచున్నందుకు అరెస్టు చేయబడిన కానా, వెంకట రెడ్డిగారలు ఈ నెల 4 న విజయవాడలో విడుదల చేయబడిరి. వీరిని సూర్యాపేటలో అరెస్టుచేసి, కృష్ణాజిల్లాలో వారిపై కేసులు వున్నవని బందరు తీసుకు వెళిరి. అక్కడనుండి విజయవాడకైలుకుపంపి అక్కడ విచారణ జరిపిన విదుప వారిపై ఏమీనేరములు లేనందున విడుదల చేసిరి కానా, వెంకట రెడ్డిగారలు కాంగ్రెస్ వారులు కారనీ, వారు నడిపే శిక్షణ తరగతులు అధికార కాంగ్రెస్‌కు సంబంధించినవి కావనీ, వారు కమ్యూనిజమును, నాస్తికత్వమును బోధిస్తున్నారనీ జిల్లా కాంగ్రెస్ వారు పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలియుచున్నది అదికాక వారిరువురూ, కృష్ణాజిల్లా వారనీ, వారు నల్లగొండ జిల్లాలో వుండరాదనీ పోలీసులు అభిప్రాయ పడినారట. వెంకట రెడ్డిగారు సూర్యాపేట వాస్తవ్యుడు. అయితే ఆయన నల్లగొండ జిల్లా వాస్తవ్యుడు కాదని ప్రభుత్వానికి లోందరు కాంగ్రెస్ వారులు ఫిర్యాదు చేసియున్నారని అనుకొంటున్నారు. తాను సూర్యాపేట వాస్తవ్యుడనని ప్రధాన పౌర పరిపాలనాధికారికి తెల్పుకొనే నిమిత్తం ఆయన హైదరాబాద్ వెళ్లినాడు.

(స్వ. వి)

బాజ్పాయ్ లోజాతో సంభాషణ

ఢిల్లీ, జూన్ 13: అయిక్యరాజ్య సమితిచే నియమింపబడిన కాశ్మీర్ కమిటీలోని సభ్యులగు డా॥ అల్బర్డ్ లాజాలోగారు ఇండియాప్రభుత్వ ప్రతినిధియగు శ్రీ గిరిజా శంకర బాజపాయిగారితో మాట్లాడుటకై ఢిల్లీకి వచ్చియుండిరి. కాశ్మీరులో పాకిస్తాను ప్రభుత్వము, ఇండియా ప్రభుత్వ[illegible] ఉమ్మడిగా [illegible] ఒడంబడిక మరకులకు ఇండియా ప్రభుత్వ మొసంగిన [illegible] లిరుయుగా నే కొన్ని అంశములను గూర్చిన సంశయములను నివృత్తిచేసికొను నిమిత్తమై బాజపాయిగారితో ఇంటర్వ్యూ జూన్ 11 తేదిన మాట్లాడెను. నేడు తిరిగి రెండు పర్యాయం సంభాషణలు జరిపిరి. కాశ్మీరు యుద్ధవిరమణ ఒడంబడిక విషయములు [illegible] ప్రభుత్వములకు సమ్మతి [illegible] కాశ్మీర్ కమిటీయు [illegible] కాంగ్రెసు మీదు [illegible]

"సంస్థానాధీశ్వరుడు" అనే మాటకు అభ్యంతరం

క్రొత్తపదం కోసం అన్వేషణ

న్యూఢిల్లీ జూన్ 13. "భారతీయ సంస్థానాధీశ్వరుడు" అనే మాటకి సవాంతరం సాధించడానికై ప్రయత్నం జరుగుతున్నది. రాజ్యాంగ పరిషత్సభ్యులు పలువురు "అధీశ్వరుడు" డనే మాటకి అభ్యంతరాలు చెబుతున్నారు. వారు ప్రజాస్వామ్యంపై ఆధారపడిన రిపబ్లిక్ వారులవటం చేత మహారాజాలైనా, మహారాజాధిరాజాలైనా, నవాబులైనా, రాజప్రముఖులైనా ఎవరైనా, "అధీశ్వరు" డనే మాటకు వారు ఒప్పుకోవటంలేదు.

క్రొత్తరాజ్యాంగం క్రింద రాష్ట్రాలకు, సంస్థానాలకూకూడ "స్టేట్" అనే పేరే ఉంచబడింది. రాష్ట్రాలకు అధికారముఖ్యులుగా గవర్నర్లుందురు. సంస్థాన ముఖ్యులకు పేరేమి ఉంచవలెనో అందుకుగాని నాయకత్వాన ఉన్న ముసాయి వాసంఘం ఆలోచించి నిర్ణయిస్తుంది.

విదేశీ పెట్టుబళ్లకు పాకిస్తాన్ షరతులు

పారిస్, జూన్ 13. "రాజకీయమైన ప్రతిబంధకాలేమీలేని పక్షంలో విదేశీ పెట్టుబళ్లను పాకిస్తాన్ సంతోషంతో ఆహ్వానించుచుంది" అని పాకిస్తాన్ ఆర్థిక మంత్రి గులాంమహమ్మద్ ఈ వేళ పారిస్‌లో ఒక ప్రకటనచేశాడు. ఆయన ఇంకా యీక్రింద మరకులు పేర్కొన్నారు.

1 విదేశీ పెట్టుబళ్లతో స్థాపించబడే పరిశ్రమల్లో నూటికి 30 వంతులు వేళ్లు పాకిస్తానీయులకు యివ్వాలి.

2. ప్రజల జీవనపరిణామాన్ని పెంపొందించటం పాకిస్తాన్ పరమాదర్శం. మా విధానమంతా ఈ ఆదర్శానికి లోబడి వుంటుంది.

గులాంమహమ్మద్ ఫ్రెంచి ఆర్థిక మంత్రి మారిస్ పెచీని కలుసుకుని 45 నిమిషాలపాటు సంప్రదించారు. అనంతరం ఆర్థిక వ్యవహారాల ప్రధాన చాలకుడు హెర్వీ ఆల్ఫాన్‌తోను కలుసుకుని ఫ్రెంచి విదేశాంగ కార్యాలయంలో ఆయనతో విందారగించారు సంప్రదింపులు చాలా సుముఖంగా వున్నాయనీ ఫ్రెంచి పాకిస్తాన్ ఆర్థిక వ్యవహారాలలో మించి సహకారమేర్పడే అవకాశ మున్నదనీ గులాంమహమ్మద్ అన్నారు.

ఈయన రేపటిదినం లండన్ వెడుతున్నారు. అక్కడ పాకిస్తాన్ వాణిజ్య మంత్రి ఫజ్‌లూర్ రహమానును కలుసుకుంటారు. రహమాన్ కూడా క్రిందటివారం పారిస్ వచ్చివెళ్లారు. అటుతరువాత గులాంమహమ్మద్ పాకిస్తానుకు తిరిగివచ్చేలోగా బెల్జియం, అమెరికాలకు వెళ్లి వస్తారు.

పాకిస్తాను రష్యాల వ్యాపార ఒడంబడిక

లండను, జూన్ 13. రష్యా, పాకిస్తానులు ఏయే సరుకులు పరస్పరం ఎగుమతి చేసుకోవాలనేది నిర్ణయం కాగానే రష్యా వ్యాపార ప్రతినిధులు కరాచీ వస్తారనీ, పాకిస్తాను రష్యాల మధ్య వ్యాపార ఒడంబడిక బరుపుచుందనీ ప్రస్తుతం ఇక్కడికి వచ్చి ఉన్న పాకిస్తాను వాణిజ్య, పారిశ్రామిక మంత్రి ఫజ్లూర్ రహ్మాన్ అన్నాడు.

ప్రాన్సుకూడా కరాచీకి వ్యాపార ప్రతినిధులను పంపుతున్నదట. ఈజిప్టు, చెకోస్లొవేకియా, పోలండులు ఇదివరకే పాకిస్తానుతో వ్యాపార ఒడంబడికలు చేసుకొన్నవి. పాకిస్తాను దిగుమతుల విషయంలో లైసెన్సు పద్ధతి ఇరువైపుల చాలా సడలించింపట.

ప్రస్తుతం పాకిస్తాను పారిశ్రామికాభివృద్ధికి కృషిచేస్తున్నారు. తద్వారా ఎగుమతులు పెంచుకొంటూగట. బ్రిటన్‌లో కొనే యంత్రసామగ్రితో తూర్పుబెంగాలులో కూడువారి ఫ్యాక్టరీలు సాగిస్తారట.

రహ్మాన్ బ్రిటిషు వ్యాపారదళ్లు అన్యక్రాంతి తోనూ, క్రిప్సుతోనూ మాట్లాడి యున్నారు. [illegible] యుద్ధానంతర [illegible] ఫిర్యాదు పద్ధతులు [illegible], జర్మనీ స్విట్జర్లాండు, ఇటలీలు పాల్గొనుచు జులైలో కరాచీ చేరతాట.

బ్యాంకు పనివాండ్ల తగాదాల పరిష్కారం

ఢిల్లీ, జూన్ 13. బ్యాంకుల ఆసాములతో బ్యాంకు పనివాండ్లకు కలిగిన వివాదములు పరిష్కరించు నిమిత్తమై మాజీ హైకోర్టు న్యాయమూర్తులు ముగ్గురు ఒక పరిష్కార [illegible] ఇండియా గవర్నమెంటు [illegible]

సమీప, దూర ప్రాచ్యాల్లో ఆహార పరిస్థితి

చక్కబరచుటకు కొన్ని సూచనలు

పారిస్, జూన్ 13: "మారప్రాచ్యంలో సయాం, బర్మా ఇండోచైనాలు లేప్ప బియ్యపు ఆహారంపై ఆధారపడే మిగతా దేశాలన్నీ పూర్వంకంటే అధ్వాన్నస్థితిలో ఉన్నా" యని. ఐ. రా. ఆహార, వ్యవసాయ సంఘపు డైరెక్టరు జనరల్ నోరిస్ డాగ్ ఇవ్వాళ ఒక నివేదికలో ప్రకటించాడు.

ఆసియాలోనూ, సమీప ప్రాచ్యంలోను ఆహార వ్యవసాయ పరిస్థితి ఎట్లా ఉన్నదో పరిశీలించే నిమిత్తం ఆ ప్రాంతాలలో సంచరించి వచ్చిన డాగ్ తన నివేదికలో ఆహారోత్పత్తి అధికముపరకు ఈ క్రింద సూచనలు చేశాడు.

(1) పశు సంపదను జాగ్రత్తగా పోషించి, అభివృద్ధి చేయాలి. దీనికై పశువ్యాధులకు నవీన చికిత్సా పద్ధతుల నవలంబించాలి.

(2) పశువుల మేతపై కూడా అధికం చేయాలి. (3) చేపలను పట్టడం నవీన పరికరాలతోను, సరియైన టెక్నికల్ విజ్ఞానంతోను, జరపాలి (3) చాల ప్రాంతాలలో ఎక్కువ అరణ్య భూభాగ మున్నది. కాని అడవులలో లభించే కలపను సరియైన సాధనాల ద్వారా ఉపయోగించుకోవడం లేదు. అడవుల ఉపయోగమును ప్రభుత్వములు తమ జాతీయ అర్థిక కార్యక్రమంలో ఒక అంశంగా పెట్టుకోవాలి (4) భూమి అనురకపువిధానములు బహుహీన స్థితిలో ఉన్నందున, వానిని సంస్కరించాలి (5) గ్రామ పరిశ్రమల అభివృద్ధి చేసి నిరుద్యోగులకు పని కల్పించాలి. (6) గ్రామాలలో గోళ్లను అధికంగా నిర్మించాలి. (7) నీటి వసతి గ్రామ పారిశుద్ధ్యము, ఆరోగ్యము మొదలైన వాటిపై శ్రద్ధ తీసుకొనుట ఉత్పత్తి శక్తిని అధికం చేస్తుంది, (8) సహకార పరపతి విధానం ఎక్కువగా అమలు లోకి రావాలి (9) ధాన్యమునకు న్యాయమైన ధరలు నిర్ణయించాలి. కర్షకుల మనస్సు సంతృప్తి పడేటట్లు చూడటం ప్రభుత్వాల ముఖ్య కర్తవ్యం.

ప్రపంచ జనాభా సమస్యల పరిశీలన

భారతదేశములో ప్రారంభమగు అవకాశము

బొంబాయి, జూన్ 13: ఐక్యరాజ్య సమితిసంస్థ త్వరలో ప్రపంచ జనాభా సమస్యలను పరిశీలింప బూనుకొనునని, ఈ పరిశీలన మొదట భారతదేశములో జరుగవచ్చునని ఐక్యరాజ్యసమితి జనాభా కమిషను కార్యదర్శి డా॥ చంద్రశేఖరన్ గారు చెప్పిరి ఐక్యరాజ్యసమితిలో సభ్యత్వము వహించియున్న దేశములు లేమ సాంఘిక, ఆర్థికాభివృద్ధి స్కీములను కొనసాగించుటకు ఈ పరిశీలన చాలా సహాయకారిగా నుండునని డా॥ చంద్రశేఖరన్ గారనిరి.

డా॥ చంద్రశేఖరన్ గారు కలకత్తా యందలి అ. భా. ఆరోగ్య, పారిశుద్ధ్య సంస్థలో లెక్చరు శాఖాచార్యుడు. ఐక్యరాజ్యసమితి కార్యదర్శి ట్రిగ్వేలై గారి ప్రత్యేక రాయబారిగా వీరు నేడు లేక్ సక్సెస్‌నుండి భారతదేశము వచ్చియున్నారు. జనాభా సమస్యల పరిశీలన స్కీముగూర్చి భారత ప్రధాని పండిత నెహ్రూగారితోను, ఇండియాప్రభుత్వ ఉద్యోగులతోను చర్చింప వీరు బుధవారమునాడు ఢిల్లీకి బయలు దేరి వెళ్లెదరు

జనాభా సమస్యను, సాంఘిక క్షేమము దృష్టిలో నుంచుకొని సాంఘిక ఆర్థికాభివృద్ధికై వివిధ దేశములు సాగించు పథకములను పరిశీలించుటయే ఐక్యరాజ్యసమితి ఉద్దేశ్యమని చంద్రశేఖరన్ గారనిరి. ఐక్యరాజ్యసమితి ఆర్థిక, సాంఘిక సంఘము సరిగా అభివృద్ధికాని దేశముల సమస్యలను విచారించుటలో ఈ పరిశీలన ఉపకరించునని డా॥ చంద్రశేఖరన్ గారు చెప్పిరి.

12 మంది ప్రవీణులతో కూడియున్న ఐక్యరాజ్యసమితి జనాభా కమిషను జనాభాను, ఆర్థిక, సాంఘిక సమస్యలను [illegible] ప్రధాన్య మొసంగనున్నదనీ, ఈ పరిశీలనను ఐక్యరాజ్యసమితి ప్రవీణులు సాగించునని డా॥ చంద్రశేఖరన్ గారు చెప్పిరి

పారిస్ కార్నర్‌లో రంగుల స్తంభము, గోపురగడి మూరిం

మద్రాసు జూన్ 14 జాతీయపు ప్యారిస్ కార్నర్‌లో మధ్యగా అనేక రంగులు గల నీటి బుగ్గను, [illegible] గడి మూరపు గోపురమును నిర్మించే విషయం ఆలోచించుటకు [illegible] జూన్ 21 వ తేదీ [illegible]

ఎతాంతరం వివాహ ఫలితంగా కొట్లాట

5 గురి మరణం, 14 గురికి గాయాలు

అహమ్మద్ నగర్‌లో కాందిశీకులపై 144 వ సెక్షన్

అహమ్మద్ నగర్, జూన్ 13.—మన్న శనివారంనాడు అహమ్మద్ నగర్‌లో మతాంతర వివాహ ఫలితంగా కొట్లాట జరిగి అందులో 5 గురు మరణించారు. 14 మంది గాయపడ్డారు ఒకహోటల్ తగుల పెట్టబడి 10 వేల నష్టం సంభవించింది.

మతాంతర వివాహ వార్తవిని శనివారం సాయంత్రం అహమదాబాద్‌కి సమీపంలోఉన్న విమ్‌పూర్ కాందిశీక శిబిరంలో నివసిస్తున్న కాందిశీకులు అహమ్ నగర రైలుస్టేషన్ దగ్గరపోగై వివాహాన్ని ఆక్షేపిస్తూ ప్రదర్శన జరిపారనీ, దానిమీద కొట్లాట జరిగిందనీ తెలుస్తున్నది. ముగ్గురు అప్పటి కప్పుడే చనిపోయినారు. ఇద్దరు దరిమిలా గాయాలకు చనిపోయినారు.

ఇతర ప్రాంతాలనుంచి కాందిశీకులు అహమ్ నగర్‌కి రాకుండా నివారించటానికి అహమద్ నగర్—పోండ్ మధ్య రైళ్ళు తాత్కాలికంగానిలుపబడినవి. విమ్‌పూర్ శిబిరంలోని కాందిశీకులు అనుమతి పత్రాలు లేందే శిబిరం విడిచి రాకూడదని 144 వ సెక్షన్ కింద ఉత్తరువు జారీ చేయబడ్డది.

స్వాతంత్ర్యం మా జన్మ హక్కు

ప్రపంచ కోర్టుప్రతినిధికి మాహే ప్రజల నివేదిక

కాలికట్, జూన్ 13 —"స్వాతంత్ర్యం మా జన్మహక్కు, దాని ఫ్రాన్స్ ఒక బహుమానంపలె మాకివ్వలేదు జన వాక్య నిర్ధారణ ద్వారా నిర్ణయించలేని సంగతికూడా కాదు. ఈ మాహే పట్టణ పౌరుల్లో అధికసంఖ్యాకులు ఇండియాలో కలవాలని కోరుకున్నారు. అన్నిటికీ పెద్ద రాజకీయ పక్షమైన మహాజనసభ, ఇండియన్ సోషలిస్టు పార్టీ, కమ్యూనిస్టు పార్టీలు ఈకోరికనే వెల్లడిస్తున్నవి" అని ఇండియన్ [illegible] మాహేచేరాలని వాదించే పౌరుల ప్రతినిధి సంఘ మొకటి ఈ వేళ అంతర్జాతీయ న్యాయస్థాన పరిశీలకుడు హ్యూగో ఆండర్సన్‌కు కలుసుకుని సమర్పించిన నివేదికలో వెల్లడించారు. ఈ ప్రతినిధి వర్గానికి సి. ఇ. రామచంద్ర నాయకత్వం వహించారు.

ఆంధ్రదేశ పంచాయతీల మహాసభ

21 వ తేదీ రాజమహేంద్రవరంలో జరుగును

రాజమహేంద్రవరము, జూన్ 11: ఆంధ్రదేశపంచాయతీల మహాసభ ఈ నెల 21వ ఇచ్చట శ్రీ కళా వెంకటరావుగారి అధ్యక్షతన జరుగును. శ్రీ కల్లూరి చం॥ మాలిగారు ప్రారంభోపన్యాసము చేస్తారు.

విక్రయములపన్ను చట్టం పరిపాలన

1947-48 ప్రభుత్వనివేదిక

మదరాసు, జూన్, 13. 1947-48 సంవత్సరములో 1939 సం॥ పు విక్రయపన్ను చట్టపరిపాలన మునుపటి కంటే కరమగుచున్నదని ప్రభుత్వం నివేదికలో తెలిపినది.

పైనివేదిక సంవత్సరములో బకాయిలతోకూడచేరు 9,60,76,765 ల మిండ్రాసు లెరు 8,43,45,189 లు వసూలు అయ్యెను. వసూలు పనికి చిక్కులేవీ లేవు. ఈసందర్భములో గ్రామోద్యోగుల పని రివిన్యూ డిపార్టుమెంటువారి సహకారములు సంతృప్తికరముగవున్నది.

లైసెన్సులు ఇచ్చుటకూడ తృప్తికరంగానేవుంది. అర్హమైన కేసులలో పెనాల్టీ లైసెన్సులు ఇవ్వబడినవి.

1947-48 సంవత్సరములో రు 97,067 [illegible] ఇవ్వబడినవి. 20 [illegible] కమిషన్ ఏజంట్లుతప్ప తతిమా వర్తకులు లెఖలుపుంచుట తృప్తికరముగవున్నది.

ఈ సంవత్సరములో ప్రభుత్వముపై 57 దావాలు పడినవి. సంవత్సరాంతమునకు 48 దావాలు విచారణలో వున్నవి. పరిష్కారమైన 9 కేసులలో 6 ప్రభుత్వమునకు వ్యతిరేకమైనవి 1 [illegible] 1 అనుకూలం 1 కేసు పునఃసంహారంలో [illegible]

గత 8 సం॥ లలో [illegible]

ాంగరీ, బల్గేరియా విచారణ

రష్యా తిరస్కృతి

ండన్, జూన్ 13 రుమేనియా, యా, హంగరీదేశాలు శాంతి ఒడంబడికలను భంగపరుస్తున్నాయని అమెరికా ఆక్షేపణ తూ, ఈ విషయాన్ని విచారించ అగ్రరాజ్యత్రయ సమావేశం జరప అమెరికా బ్రిటన్లు రష్యాను ఆహ్వానించాయి. ఈ ఆహ్వానాన్ని తిరస్కరిస్తూ మాస్కో రేడియో ఈవేళ ప్రకటించింది

బ్రిటన్ అమెరికాల ఆక్షేపణలకు గాడు జేశాలు సమాధానాలిచ్చి య్ ఆ సమాధానాలు చాలా సమంగా వున్నాయ్. మానవహక్కుల పరి శాంతి ఒడంబడిక పరిరక్షణ ఈ దర్యాలు వారి సమాధానాలలో ష్టంగా కనుపించుతున్నాయ్.

ఈ రాజ్యాలు ఇటీవల తీసుకున్న చర్యలు శాంతి ఒడంబడికకు ప్రతికంగా వున్నాయని ఏప్రియల్ 2 న అమెరికా ఆక్షేపణ తెల్పింది ఈ ఆక్షేపణలో ఏకీభవించలేక ంది ఆ రాజ్యాలు తీసుకున్న లు శాంతి ఒడ బడికకు భిన్నంగా పోవటమేకాకుండా కేవలం దాని ాత్రికే పాధనాలుగా వున్నాయ్

ప్రజలకు గల సకలమైన ప్రజామిక హక్కులనూ కూలదోయటానికి ఫాసిస్టు తత్వ తో పనిచేసేసంఘాలు పొందుపరా వుండటంచేత వాటిని దివేయటానికిగాను ఆయా చర్యలను నిరిగా తీసుకోవలసిన బాధ్యత ఆ యలమీద వుంది

అల్పసంఖ్యాకుల రక్షణ

రమితి తాలూకు ఉప సంఘ సమావేశం

లేక్‌సక్సెస్ జూన్ 13 ఐక్యరాజ్యతి తాలూకు అల్ప సంఖ్యాకరక్షణోప సంఘ సేడిచ్చట రెండవసారిగా సమమైనదని పి టి ఐ విలేఖరి శ్రీ డి కాగ్లే వ్రాస్తున్నాడు

ఈ సమావేశంలో ఇండియా ప్రతినిధి మసానీ ఈ ఉపసంఘ కార్యక్రమాన్ని ప్రసంగించారు వర్ణానికి సంబంధించి, జాతీయతకు సంబంధించి మతానికి సంబంధించి భాషకు సంబంధించి ంచంలో బహుళ కాలుగా అల్పసంఖ్యవర్గాలు ఏర్పడివున్నాయి వీరి హక్కుల రక్షణకుగాను ఐక్యరాజ్యతి స్వయంగా పనిచేయగలందులకుగాను ఉపసంఘ వారు ఈ సమస్యను క్షుణ్ణంగా పరిశీలిస్తారు 1949 లో సమితి ఆమోదించిన తీర్మానాన్ని పురస్కరించుకొనే పరిశీలన జరుగుతున్నది అని ఆయన పరిచారు



డా దా దూ పాస్ పోర్టు

ద. ఆ. ప్రభుత్వం చర్య అనుచితమని ట్రాన్స్‌వాల్ సుప్రీంకోర్టు పునరుద్ఘాటన

డ్రైపోరియా జూన్ 18 డాక్టరు దాదూకు ఆయన పాస్‌పోర్టును విధిగా తిరిగి ఇచ్చి తీరాలని ట్రాన్స్‌వాల్ సుప్రీం కోర్టు న్యాయమూర్తి ముర్రే అది రద్దు ఇచ్చిన తీర్పుకు వ్యతిరేకంగా దక్షిణ ఆఫ్రికా ఆంతరంగికశాఖా మంత్రి టి జి డాంజస్ చేసిన అప్పీలును ఈ రోజున ట్రాన్స్‌వాల్ సుప్రీంకోర్టువారు త్రోసివేశారు

దక్షిణాఫ్రికా ఆంతరంగిక శాఖా మంత్రి డాంజస్ అప్పీలును ఈ రోజున డా॥ జస్టిస్ మలాన్ కొట్టి పారవేశారు జస్టిస్ మలాన్ నిర్ణయంతో జస్టిస్ డివెల్లియర్స్ జస్టిస్ డి వెట్ గార్లు ఏకీభవించారు

డా॥ మలాన్ తనతీర్పులో ఈ విధంగా తెల్పారు,

డా॥ దాదూ పాస్‌పోర్టు తిరిగి ఆయనకు విధిగా ఇచ్చితీరాలని జస్టిస్ ముర్రేఇచ్చిన తీర్పుకు విరుద్ధంగా డాంజస్ ఈఅప్పీలు చేశాడు

డా॥ దాదూ పాస్‌పోర్టులు అన్యాయంగా లాక్కున్నారని, ఈ విధమైన న్యాయవిరుద్ధకార్య జరగడానికి కారణమైన దక్షిణ ఆఫ్రికా ఆంతరంగిక శాఖామంత్రిని దోషిగా పరిగణించవలసివుందని జస్టిస్ ముర్రే తనతీర్పులో చెప్పినాడు

ఇప్పుడు డాంజస్ తన అప్పీలులో ఉభయమైన తీర్పుఇచ్చే అధికారం సుప్రీంకోర్టువారికిలేదని వాదిస్తూ అందుకు విశిష్ట రాజ్యాధికార తనకు వున్నదని అంటున్నాడు అందువల్ల ఆ పాస్‌పోర్టును ఆక్షేపణగా పరిగణించడానికి వీలులేదని క్రిస్ లయబిలిటీస్ చట్టంప్రకార ఆ పాస్‌పోర్టును వశపరచుకోనడం తప్పదం ఎంతమాత్రం కాదనికూడా ఆయనే ఈ అప్పీలులో పుటంకించివున్నాడు

ఇందులో విశిష్ట రాజ్యాధికార నియమాన్ని తీసుకుంటే అని ఎప్పుడో శాసనాదు నిరంకుశ ప్రభువులు అనులు చేసిన అధికారం అని చెప్పవలసి వుంటుంది అయినా ఇచ్చట దాని ఉనికి అనుమానాస్పదంగానే వుంది ఇప్పుడు తిరిగి నిరంకుశంగా వ్యవహరించ దలచుకున్నా వాళ్లు తిరిగి ఆ అధికారంమాటున తలదాచుకో చూడటం గర్హ్యం

అప్పీలులోని తక్కిన అంశాలతో గూడా తాను ఎంతమాత్రం ఏకీభవించలేనంటూ జస్టిస్ మలాన్ దాన్ని త్రోసిపారవేశారు

ఫ్రెంచివలసల భవిష్యత్తు

శ్రీస్వామి అరవిందఘోష్ అభిప్రాయం

పాండుచేరీ, జూన్ 14 చంద్రనగర్ పాండుచెరీ మొదలైన ఫ్రెంచి వలసలన్నీ భారత దేశంలో చేరిపోవాలనీ ఆధ్యాత్మికంగా భారతదేశం ప్రపంచాని కంతకూ నాయకత్వ వహించ వున్నదనీ శ్రీ స్వామి అరవింద ఘోష్ అన్నట్టు అరవిందాశ్రమ ప్రతినిధి ప్రకటించారు భారత దేశ లో యేయూలా యిటువైపైన ఫ్రెంచి ప్రభుత్వం వుండటం ఆశ్రమ వాసుల్లో యెవ్వరికీ యిష్ట లేదని ఆయన అన్నారు

గాంధిజాతీయ స్మారకనిధి

లెక్కలు పంపవలెనని డా॥ రాజేంద్రప్రసాద్ ఉత్తరువు

న్యూఢిల్లీ జూన్ 13 గాంధిజాతీయ స్మారకనిధికి ద్రవ్యము వసూలుచేసిన రాష్ట్రీయ సంఘములు, సంస్థాన సంఘములు వ్యక్తులు తమ లెక్కలను, ఉపయోగించని రసీదులను నిరాలస్యముగా నిధి కేంద్ర కార్యాలయమునకు పంపవలెనని గాంధి స్మారకనిధి అధ్యక్షులు డా॥ రాజేంద్రప్రసాద్‌గారు ఒక ప్రకటన ద్వారా కోరుచున్నారు

రాష్ట్రీయ సంఘములు, సంస్థాన సంఘములు లెక్కలు తయారుచేసి పంపువరకు కేంద్రసంఘము లెక్కలు పూర్తి చేయజాలదు ఇప్పటికే జిల్లా తాలూకా మున్సిఫ సంఘములు వ్యక్తులు తమ లెక్కలు పంపువరకు రాష్ట్రీయ సంస్థాన సంఘముల లెక్కలు పూర్తి చేయజాలమని డా॥ రాజేంద్రప్రసాద్ గారు చెప్పుట వివిధసంఘములు తమ లెక్కలు తయారు చేయుచలో తొడ్పడుటకు కేంద్ర కార్యాలయమువారు ప్రత్యేక సిబ్బందిని నియమించి రనుచున్నారు, ఈ సిబ్బంది త్వరలో వివిధ రాష్ట్రీయులకు, సంస్థానములకు వెళ్లుదురని ఆయన చెప్పుచు ద్రవ్యము వసూలుచేసిన వారందరు తమ లెక్కలక రసీదు నకళ్లను, ఉపయోగించిన రసీదులను నిరాలస్యముగా రాష్ట్రీయ సంఘములకును సంస్థాన సంఘములకును పంపవలెననుచున్నారు జూలై 31 తేదీ నాటికి లెక్కలు ఆడిట్ పూర్తి యగుటకు వీలుగా అందరు లెక్కల నన్నిటిని పంపవలెనని కోరుచున్నారు

గతేడాది ఆదివార్షముల లో చావలి వెంకట హనుమంతరావుగారి అధ్యక్షతన విజయవాడలో జరిగిన ఆంధ్రరాష్ట్ర పత్రికారచయితల సభకు హాజరైన ప్రతినిధులు అధ్యక్షుడు హనుమంతరావు బ్రిటిష్ సమాచారశాఖాధికారి హారీ హీథ్ ఆహ్వానసంఘాధ్యక్షుడు గుమ్మడి దల సుబ్బారావు, మల్లెల శ్రీరామమూర్తి ప్రధాన కార్యదర్శి ఫణిభూషణరావు ఆంధ్రపత్రిక సంపాదకుడు శ్రీ కంభు ప్రసాద్ సంయుక్త కార్యదర్శి నీలం రాజు వెంకటశేషయ్య ప్రభృతులు ముందువరుసలో నిలబడియున్నారు

అగ్రరాజ్యాలు తమవిబేధాలను పరిష్కరించుకోలేకపోతే-

సమితి జోక్యం చేసుకోవలసివస్తుందని అధ్యక్షుడు ఇవాట్ ప్రకటన

సిడ్నీ జూన్ 13 ఐక్యరాజ్యసమితి అధ్యక్షుడు హెర్బర్ట్ వీవాట్ ఈవేళ లండన్‌నుంచి ఇక్కడికి విమానంలో తిరిగి వచ్చారు విమానం దిగిన అనంతరం ఆయన యీ ప్రకటించారు

"ఐక్యరాజ్యసమితి నేడు చాలా బలపడివుంది మూడవ ప్రపంచ యుద్ధం రాకుండా అరికట్టివేయగల శక్తి దానికి వుంది

"అగ్రరాజ్యాలు మధ్య వున్న వైమనస్యాలే ఐక్యరాజ్యసమితి కార్యక్రమానికి ఇంకా కొంత ప్రతిబంధకంగా వున్నాయ్ జర్మనీ జపాన్ సమస్యలను అగ్రరాజ్యాలు తమలో తాము పరిష్కరించుకోలేకపోతే ఐక్యరాజ్యసమితి జోక్యం తీసుకొని పరిష్కరించవలసి వుంటుంది

'ఇంకా నీషియా సమస్య త్వరలో తేలిపోతుంది అన్నారు

వల్లూరి సుబ్బారావు గారి దారుణ హత్య

రామచంద్రపురం తాలూకా రైతు ప్రముఖుడు

(స్వకీయ విలేఖరి)

కాకినాడ జూన్ 11 రామచంద్రపురం తాలూకా వేలటూరు కాపురస్తుడు శ్రీ వల్లూరి సుబ్బారావుగారిని ఆ గ్రామ సమీప పొలములో శుక్ర తేదీ రాత్రి మిడమీద దడదమీద పొట్టమీద కత్తితో పొడిచి చంపిరి ఇది జరిగిన ఒక గంటకు ఒక హరిజనుడు యీ వార్త గ్రామప్రజల కందజేసెను

ఆ రోజు మధ్యాహ్నము సుబ్బారావు గారు కారు గ్రామంలో నే విడిచి వంపెద్దుబండిపై గుమస్తాతో రామచంద్రపురం వెళ్లి తిరిగి చీకటి పడుసరికి గ్రామపొలిమేరకు చేరెను గుమస్తాను బస తీసుకొని వెళ్లిపొమ్మని తాను పొలములోనికి వెళ్లెను తర్వాత ఘాటునవున్న కొంతమంది దుండగీండ్రు సుబ్బారావు గారిపై పడి, మెడపైన పొట్టపైన కత్తితో పొడిచి చంపిరి

సుబ్బారావుగారు కొప్పు ధనికుడు పొలము రు 50 000/ లు ఆదాయము వస్తుంది కమ్మవారు, కమ్యూనిస్టుల వ్యతిరేకి, కాంగ్రెసువాది. ఆయన్ను ఖూనీ చేస్తామనే ఉత్తరాలు వచ్చాయని కూడ ప్రతీతి కలదు ఆయనకార్ రివాల్వరు కలదు దానిని ఉపయోగించ సావకాశము లభించియుండలేదని చెప్పుకొనుచున్నారు వయస్సు 37 సంవత్సరములు ఇద్దరుభార్యలు రెండవభార్యకు యిద్దరు ఆడపిల్లలు

సహకార సంస్థలసభ

చెన్నరాష్ట్ర సహకార సెంట్రల్ బ్యాంకులు పోటు వ్యాపారస్థుల సభ 16 17 తేదీలందు మదరాసు చేపాకు పెలేటు హాలునందు ఉ॥ 10 గం జరుగును ఆహారశాఖ మంత్రి గౌ॥ కోట్ నిట్టూరియా గారు ప్రారంభోపన్యాసము కొసంగుదురు సహకార శాఖ మంత్రి చంద్రమౌళిగారు అధ్యక్షత వహింతురు

అంతర్జాతీయ గోధుమఒడంబడిక

అమెరికన్ సెనేటు ధృవపరచినది

వాషింగ్టన్ జూన్ 13 అమెరికను సెనేటు నేడు అంతర్జాతీయ గోధుమ ఒడంబడికను ఏకగ్రీవముగా ధృవపరిచినది

ఈ ఒడంబడిక అమలులోనికి రావలసినయెడల 100 కి 70 వంతులకంటె తక్కువకాని గారంటీడ్ కొనుగోళు 100 కి 80 వంతుల గారంటీడ్ అమ్మకములు చేయు ప్రభుత్వములు జులై 1 వ తేదీలోపుగా దానిని ధృవపరుపవలెను 42 దేశములలో యింతవరకు ఒక్క కెనడా మాత్రము ఈ ఒడంబడికను సంపూర్ణముగా ధృవపరచినది

హైదరాబాద్ సంస్థాన కాంగ్రెస్ అధ్యక్షపదవి

ఎం చన్నారెడ్డిగారి ప్రకటన

హైదరాబాద్, జూన్ 3 సంస్థాన కాంగ్రెస్ అధ్యక్షపదవికి తాము పోటీ చేస్తున్నారన్న వార్తలు నిరాధారమైనవంటూ డాక్టర్ ఎం చన్నారెడ్డిగారు నేడు 'ఆంధ్రపత్రిక విలేఖరికి తెలియచేశారు

ప్రస్తుత స్థితిగతులలో అధ్యక్షుడుగా ఉండతగినవ్యక్తి బూర్గుల రామకృష్ణరావు గారేనని సమర్థుడయిన ఆయన చేతులో కాంగ్రెసు సంస్థానము పదిలంగా ఉండగలదని, స్వామిజీ ఈసారి పోటీచేయనని కొంతమంది స్నేహితులతో అన్నారు కాబట్టి రామకృష్ణరావుగారు అధ్యక్షుడుగా ఏకగ్రీవంగా ఎన్నికలుకాగలరని తమ ఆశ అనీకూడా రెడ్డిగారన్నారు

ఈ విషయమై స్వామిజీ నిన్నచేసిన ప్రకటన గురించి తెలపగా రెడ్డిగారిట్లా అన్నారు ఉభయపక్షాలకూ రాజీ సంప్రతింపులు జరుగుతున్నప్పుడు ఈసారి ఎన్నికలకు తాము నిలబడబోవడం లేదని స్వామిజీ అన్నారనీ ఇంతకంటే ఇప్పుడు ఇంకేమీ ఈ విషయమై చెప్పడం భావ్యం కాదు అయినా ఇప్పటికీ ఎన్నికకు నిలబడే వాళ్ళు స్వామిజీకి ఉన్నది

ఆంధ్రరాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్ష పదవి

సంస్థాన ఆంధ్రరాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షుపదవి విషయంలో హైదరాబాదు తోటివారల పీడితిపై తాము ఎన్నికకు నిలబడబోతున్నట్లు రెడ్డిగారన్నారు (స్వ వి)

రేడియో ప్రోగ్రాములు

జూన్ 16-వ తేదీ గురువారం

మద్రాసు (ఎ) ఉ 7-30 వైకం ఎస్. రాజన్ పాట 8-30 మద్రాసు (బి) వరలె మ 12-30 ఎ. వి చెల్లమ్మ పాట. సా 5-30 ఎస్ డి సుబ్బస్వామి నాగస్వరం 6-20 జి సుబ్బులక్ష్మి పాట. 7 జంత్రపుమ్మేళనం. 8-15 రాగం తానంపల్లవి మైసూరు టి చౌడయ్యది ఫిడేలు, పాలఘాట్ మణిఅయ్యర్ మృదంగం. 9-15 'కళ' జి వెంకటాచలం ఆంగ్ల ప్రసంగం 9 30 మద్రాసు (బి) వరె

మద్రాసు (బి) ఉ. 7-15 ఎస్ సి. వసంతకోకిలం (రి). 8-30 కె. వి రామస్వామిఅయ్యర్ ఫిడేలు మ. 1 మహిళా మండలి రష్యాలో స్త్రీలహక్కుల ప్రసంగం ఎం. వైధిలి వాద్యసంగీతం. ఇల్లాలి ఇబ్బందులు 'కేవ న్' వైరులో అతిథి సత్కారం ప్రసంగం 2-15 ఎస్ కల్పకం వీణ పా 4 మహారాజపురం వి. సోదండరామన్ పాట 5-30 మద్రాసు (ఎ) వరె 6-30 గ్రామస్తుల కార్యక్రమం పుటేర పరిశ్రమలు మట్టివస్తువులు. ప్రసంగం మట్టిబొమ్మలు గీతము. 7 45 అందరికీ ఉద్యోగము ప్రసంగం 7 15 మద్రాసు (బి) వరె 9 30 కె ఆర్ ఎస్ మణిఅయ్యర్ పాట 10 0 సినిమా రికార్డులు

విజయవాడ ఉదయం 7 15 క్లారినెట్ వేణువు 7 30 మామిడి సత్యనారాయణ తార పాట 8 15 వి వేణీ ఫిడేలు సా 5 30 మామిడి సత్యనారాయణ తార పాట 6 20 వి వేణీ ఫిడేలు 6 30 గ్రామస్తుల కార్యక్రమం (మద్రాసు నుండి) 7 45 అంతర్జాతీయ సమస్యల సింహావలోకనం తాడి మల్ల జగన్నాథరావు 8 'తనదారా' ఫ్లూటు సూపకం 8 30 శ్రోతలు కోరిన రికార్డులు 9 30 ఫలింరికార్డులు

హైదరాబాద్ ఉ 7 30 నూనూబాలూ రావు ఖయాల్ 7 50 మాణిక్యరావు భజన్ 8 20 ఎం పి తారా మాను జచారి కర్నాటక సంగీతం మ॥ 1 20 కారికులకు తెలుగు ప్రసంగం సా॥ 5 జీనత్ బేగ ఖాద్రాఘజల్ 20 మాణిక్యరావు భజన్ 5 40 జీనత్ బేగం తుమరీ, 6 30 ఎ పీ తారామానుజచారి కర్నాటక సంగీత 7 30 జీనత్ బేగం ఘజల్ గీత్ 9 55 లూనూ బాలూరావు భజన్ 10 5 జీనత్ బేగ ఘజల్

మదరాసు మార్కెట్టు

బంగారు - వెండి

(ముగింపు ధర సాయం 6 30 గం॥లకు)

మదరాసు జూన్ 14

సవరన్ చిల్లరధర (అమ్మకపు ఎన్నికో సహా)	75 12 0
పెట్లా బంగారు	117 4 0
మూసి బంగారు	116 0 0
వెండి 100 తులాలు	191 0 0
వెండి ఒక తులం	1 15 0

వేరుశెనగగింజలు

(581 పౌనులు (ఒకటికి) మెషీన్ వరకు బజారు ధర)	రు 176 0 0
వేరుశెనగనూనె బజారుధర (ఏ రేజి)	
కాండి 500 పా॥ సేల్సుటాక్సుతో సహా (చేసిన్)	865 0 0

కొబ్బరినూనె

87(పౌన్లు)గలడబ్బా॥	31 6 9

ఆముదం

(50) పౌన్లు) గల 1 కాండి ఒకటికి	
మిడతరకం ఒంగోలు	రు 20 0 0
తిరుకత్తూర్	రు 325 0 0

పంచదార

(అనకాపల్లి) (2 అంగరు)	స్టాకులేదు
"ఉయ్యూరు" "	రు 93 0 0
"హాస్పెట్ (2 అ దరు)	రు 9 12 9
"బూరా సైట్ (25 పౌనులు)	12 0 0
(శిఖరదగ) కాన్పూరు	93 8 0 93 12 9
చిలర ధర	పిసె 1 కి 1 5 0
చీనిషుగర్ కాండి (25 పౌనులు)	12 0 0

మదరాసు జెలి 8

విజయవాడ

విజయవాడ జూన్ 14

(ముగింపుధర సాయం 6 K ॥ లకు)

బులియను బంగారం-పెట్లా తులం 1 కి	రు 118 0 0
మూసా	రు 117 0 0
" పాచరను	రు 75 1 0
వెండి 100 తులాలు	రు 193 0 0
తులం 1 కి	రు 1 15 0
వేరుశెనగపప్పు 175 పౌనుల ఇస్తా దళవాళి (గుంటూరు)	రు 62 0 0
" " స్పానిష్ రకం	రు 61 0 0
వేరుశెనగనూనె 25 పౌనుల మణుగు తయారు	రు 18 0 0
జూన్ వాయిదా	రు 18-2 0
వేరుశెనగ పిట్టు 165 పౌనుల బస్తా (పంచీకాళ) తయారు	రు 14 4 0
మే వాయిదా	రు 14 6

ఎండవేడిమి గరిమ ప్రమాణం 102 డిగ్రీలు

స్టెర్లింగు నిల్వలపై అభిప్రాయ బేధాలు

గుమతులెక్కువ చేయాలని బ్రిటన్, గ్గించుకోవాలని ఇండియా ఆలోచన

లండన, జూన్ 13 స్టెర్లింగు నిల్వల డి ఎంత స్టెర్లిగ్ మొత్తాన్ని డాలర్ త్తాన్ని విడుదల చేయ లంథని ఇంహ కోరుతున్నదో లండనులో కాస్త నా బయటికి పొక్కటంలేదు కాని స్తుడు చర్చలు జరుపుతున్న భారతీయ ప్రతినిధి వర్గాలు తమతమ అభియభేదాలను లేపు వెలి గ్రక్కుతో ఈ చర్చలు ఒక ప్రధాన దశను సంతరించుకుని పి టి ఐ విలేఖరి సరు తున్నాడు

తన ఎగుమతుల సభివృద్ధి చేసి వర్తలో పై చెయ్యి పొందించాలని ప్రయత్నపడుతున్న బ్రిటన్ ఇండియా స్కువ ఎగుమతి చేయగోరుతున్నదని ఇండియా దిగుమతులు తగ్గించుకొని మతు లెక్కువ చేసుకో గోరుతున్నది శాస్టెర్లింగు నిల్వలను అ తా ఒకేసారి డుకోవడం కూడా ఇండియాకు మంచిదిదు కనుక బ్రిటిష్ దిగుమతులవిషయమై డియా కొంత తటపటాయిస్తున్నది

ఈ విషయ లో ఇండియాకు సహాయపడుటానికి బ్రిటన్ ఇండియానుండి ఇతోధికంగా దిగుమతి చేసుకోవడ మొకమార్గమని వలన ఇండియాకు స్టెర్లింగు నిల్వలు పోవు

లండన్‌లోని చర్చల్లో పాల్గొనే భారతీయ ప్రతినిధి వర్గ లో భారతీయ ఖజానా ఖ జాయింటు కార్యదర్శి బి కె హూ నాయకత్వాన మరి ఐదుగురు స్థులున్నారు వీరిని ఖజానా శాఖ మంత్రి జాన్ మత్తాయ్ జూన్ 22 వ సు కొంటాడు అదే రోజున బ్రిటిష్ గానా మంత్రి క్రిప్స్ కూడా చర్చల్లో పాల్గొంటాడు

అలుమగల మనస్పర్ధ

మరాడు ప్రాణాల ఆహుతి

నిడుదవోలు జూన్ 13 అలుమగల మనస్పర్థ మూలంగా బోడపాడు హరిజనవాడలో ఈ నెల 9 న మూడు ప్రాణాలు ఆహుతి అయినవి

జమ్ములపాలెం వాస్తవ్యుడు కటికల చినఅంకులుభార్య నాగేంద్రమ్మ భర్తతో మనస్పర్థలు వచ్చినందున బోడపాడులోని తన తలిదండ్రులవద్ద వుండి 9 వ తేదీన చినఅంకులు బోడపాడువెళ్లి భార్యను తనతో జమ్ములపాలెరమ్మనమని అడగ్గా ఆమె రానన్నదట దానిమీదట అతడు ఆమెను కత్తితో పొడిచాడు నాగేంద్రమ్మ ముత్తవ 60 సంవత్సరాల వృద్ధురాలు గారపాటి అంకమ్మ అడ్డురాగా అంకులు ఆమెనుకూడా పొడిచాడు ఆ ఇద్దరూ ఆక్షణమే మరణించినారు ఆ వెంటనే ఆ కత్తితోనే అంకులు తననుతాను పొడుచుకొని చనిపోయాడు

చుదూరు పోలీసువారు కేవ పంచాయతీ జరిపి చారు కేవ పరీక్షనిమిత్త మూడు శవాలనూ 10 వ తేదీన ఇచ్చిటి ఆస్పత్రికి తీసుకువచ్చారు (స్వ వి)

పరిశ్రమలను స్వాధీనము చేసికొను ఆర్డినెన్సు జారీ చేయవలెను

జాతీయ ట్రేడ్ యూనియను కాంగ్రెస్ అధ్యక్షుని కోర్కె

న్యూఢిల్లీ జూన్ 13 ఏదైనా ఒక పారిశ్రామికసంస్థ తమ వ్యవహారములను నిర్వహించుటలో అసమర్థత జూపనయెడలను దేశాభివృద్ధికి భంగకరమగు విధానమును అవలంబించనయెడలను దానిని ప్రభుత్వమువారు తమ చేతులలోనికి తీసుకొనుటకు ఒక ఆర్డినెన్సు జారీచేయవలెనని అ భా జా ట్రేడ్ యూనియను కాంగ్రెస్ అధ్యక్షుడుగా ఖదూభాయ్ దేశాయి, కార్యదర్శి శ్రీహరిహరి నాథశాస్త్రి గారలు సమష్టిగా ఒక ప్రకటన గావించుచు చెప్పుచున్నారు

సంస్థ యజమానులు పనివారిని సంప వేసినప్పుడు లేదా సంస్థను మూసివేసినప్పుడు నిరుద్యోగులగు పనివారు పరిహారమునకు అర్హులైయుందురని ఆర్డినెన్సు నిర్వచింపవలెనని ఈ యిద్దరు ట్రేడ్ యూనియను నాయకులు చెప్పుచున్నారు

ఇట్టి ఆర్డినెన్సు వున్న యెడల యజమానులు యిష్టము వచ్చినట్లు పనివారిని పనివేయుట సంస్థను మూసివేయుట జరుగదని ఒక వేళ వారు న్యాయముగానే యిట్లు చేసిన యెడల నిరుద్యోగ కాలములో పనివారికి భుక్తి గడుచుటకు కొంత ఆధార మేర్పడునని ఈ యిద్దరు నాయకులు చెప్పుచున్నారు

తమ కార్మిక విధానమును అమలు చేయుచలో సలహానిచ్చుటకు ప్రభుత్వము వారు ఒక సంస్థను నెలకొల్ప వలెనని గూడ వీరు కోరుచున్నారు

దేశ క్షేమమునకు గాను ఉత్పత్తి హెచ్చించుటకుగాను ప్రభుత్వమువారు పరిశ్రమలకై యెక్కువ కంట్రోలు, ఈ పరిశ్రమల నిర్వహణములో యెక్కువ అధికారము స్వీకరించ వలసిన సమయము వచ్చిన వచ్చుచున్నారు

మోటార్ భీమా



మీ మోటార్ బండ్లను, దక్షిణాదిని మోటార్ భీమాకు మిక్కిలి నెద్దతియు అభివృద్ధికరమైనదియు, సరసమైన ప్రీమియము రేట్లదను, ఆలస్యములేకుండ క్లెయిములు పరిష్కరించుటకును పేరు పొందినదియు నైన, ఈ మోటార్ భీమాపథకములో భీమా చెయ్యండి.

The VANGUARD FIRE & GENERAL INSURANCE Co., Ltd.,
Head Office: MADRAS.I

ఆంధ్ర బ్రాంచి:
ప్రకాశంరోడ్డు, గవర్నరుపేట, బెజవాడ.



సౌలభ్యానికీ, తేలికగా పనిచేయటానికి
కూపర్ మగ్గములు
వాడండి. హై డ్యూటీ మిహూనైట్ పెటంట్‌తో తయారు చేయబడినవి.
52' & 58" వర్గములు,
త్వరలో డెలివరీకి దొరకును.
వివరములకు:
COOPER ENGINEERING Ltd,
Satara Road, (M. S. M. Rly)

ధాకిన్ మా విజ్ఞప్తి

1 వ పేజీ తరువాయి

ప్రజాస్వామిక పద్ధతులను నమ్మే వారికీ, పరిబలాన్ని నమ్మేవారికీ జరుగుతున్న పోరాటమే ఇది. యుద్ధాన్ని కట్టిపెట్టి చట్టబద్ధమైన పద్ధతులను అనుసరించవలసిందని మేము తిరుగుబాటుదార్లకు విజ్ఞప్తి చేస్తున్నాను. ఇప్పటి పరిస్థితుల్లో ఏ ఒక్క పార్టీకూడా బలంతో రాజకీయాధికారాన్ని సంపాదించలేదు. కమ్యూనిస్టులు నయాన చెప్పినది వినరని తెలిసినప్పటికీ వారికికూడా ఈ విజ్ఞప్తి చేస్తున్నాను. బర్మన్‌లు లేకుండా కరెన్‌లు ఒక్కరే నిలవలేరు. వారు యుద్ధాన్ని విరమించవలె నని నేను విజ్ఞప్తి చేస్తున్నాను."

తమ పరిశ్రమలు అభివృద్ధి కావటానికవసరమైన పెట్టుబడులను, యంత్రసామగ్రినీ మిత్రదేశాలు సహాయంచేస్తే బర్మా కృతజ్ఞతతో స్వీకరిస్తుందని థాకిన్ మా ప్రకటించాడు. దేశానికి 200 కోట్ల రూపాయల విదేశాల పెట్టుబళ్ళు అవసరమనీ, సక్రమాభివృద్ధివుంటే 10, 15 ఏళ్లలో ఆ అప్పును తీర్చగలమనీ, ఆయన అన్నాడు. "కమ్యూనిస్టుల విజయంవల్ల విదేశ పెట్టుబళ్లకు ప్రమాదం ఏర్పడవచ్చును. అది మాకూ నష్టదాయకమే. అయితే అవినయమై నికరమైన హామీని మేము ఇవ్వలేము" అని ఆయనన్నాడ.

చౌక్ ప్రభుత్వ వశం

మధ్య బర్మాలో పెద్ద నూనెగనుల్లో రెండవదయిన చౌక్‌ను తిమ సేనలు తిరిగి ఆక్రమించుకున్నవని బర్మా ప్రభుత్వం నేటి రాత్రి ప్రకటించింది. "తెల్లపట్టీ" వలంటీర్ దళపు కేంద్రం నింబూమీదికి తమ సైన్యాలు నడుస్తున్నవనీ, రంగూన్ చేరువుండి విరావతి డెల్టా ప్రాంతాలకు వెళ్లటానికి వారిఅయిన ట్యాంటి కాలవ మీద ఉన్న ట్యాంటి పట్టణాన్ని — రంగూన్‌కి 17 మైళ్లు — తమ నౌకలు ఆక్రమించుకున్నవనీ ఆ ప్రంటన వెల్లడించినది.

పశ్చిమబెంగాల్ కాంగ్రెస్ కార్యవర్గ పదచ్యుతి

(4-వ పేజీ తరువాయి)

జరిగింది. కొత్త అధ్యక్షు కార్యదర్శులు, అఖిలభారత కాంగ్రెస్ కార్యవర్గ సభ్యుడు, ప్రఫుల్లచంద్ర ఘోష్ ఈ విధంగా కోరినవారిలో ఉన్నారు. కాంగ్రెస్ సంఘ సభ్యులు, 310 మందికి 298 మంది ఈ సభలో పాల్గొన్నారు. అఖిలభారత కాంగ్రెస్ కార్యదర్శి కళా వెంకట్రావు కూడా సమావేశములో ఉండెను.

నేటివరకూ అధ్యక్షుడుగా ఉన్న సురేశ చంద్ర బెనర్జీ ఇప్పుడు జెనీవా అంతర్జాతీయ కార్మికసంస్థ సమావేశంలో పాల్గొంటున్నాడు. సమావేశం చివర గలభా జరిగి, హాలు బయట పేచీయున్న ప్రజాసమూహం సభకు వచ్చిన నలుగురు మంత్రులను చుట్టివేసి గోలచేశారు. రెండు టపాకాయలు కూడా విసరబడ్డవి.

సమావేశంలోపల తీవ్ర వాగ్వాదాలు జరగ్గా సమావేశంవెలుపల ప్రజలదౌర్జన్యాలు సాగినవి. న్యాయశాఖ మంత్రి నీహారేందు దత్-మజుందార్ చుట్టూ ప్రజలు మూగి ఆయనను తన్నటం జరిగింది. మంత్రులనూ కాంగ్రెస్ పెద్దలనూ కాపాడటానికి పోయిన పోలీసులను పిలిపించవలసివచ్చినది.

ప్రస్తుత పరిస్థితులలో కాంగ్రెసువారులు స్వార్థంకోసం పాటుపడితే సంస్థ అంతరించిపోతుందనీ, అంతా కలిసి రాజీపడటం అవసరమనీ కాంగ్రెస్ కార్యదర్శి విజ్ఞప్తిచేయగా, సురేంద్రమోహన ఘోష్‌కూడ బలపరచినప్పటికీ సభ్యులు రాజీకి సమ్మతించలేదనీ తెలుస్తున్నది. సమావేశానికి పత్రికలవారిని రానీయలేదు.

శరత్ బోస్ ఎన్నిక

1వ పేజీ తరువాయి

రైరి.

పశ్చిమ బెంగాలు సోషలిస్టుపార్టీ వారు శరచ్చంద్రబోసుగారి విజయమునకు సంతోషించుచున్నారు. బొంబాయిలోను కలకత్తాలోను జరిగిన యీ ఎన్నికల ఫలితమునుబట్టి ప్రజానీకము కాంగ్రెసు పక్షమున లేదని ఋజువగుచున్నది.

శరచ్చంద్రబోసు విజయం సోషలిస్టుల విజయం

బొంబాయి, జూన్ 14 బొంబాయిలోని సోషలిస్టు నాయకుడగు అశోక మెహతాగారు రిట్లు చెప్పిరి.

బొంబాయిలో పురుషోత్తమదాసు త్రికందాసుగారు ఒక ఎన్నికలో గెల్వాండరి కలకత్తాలో శరత్‌బాబు గెల్వాండెన. దీనినిబట్టి ప్రజలు సోషలిస్టు పక్షములో ఎక్కువగా చేరియున్నారని విదితమగుచున్నది. కాంగ్రెసు పెద్దల విజ్ఞపనలు కూడా ప్రజలు వినలేదు.

హిందూమహాసభ నాయకుని ప్రకటన

హిందూమహాసభ కార్యదర్శి దేశపాండేగారిట్లు ప్రకటించిరి.

శరత్‌బాబు విజయం కేవలం ఆయన పలుకుబడివల్ల లభించినదికాదు. కాంగ్రెసుకు ప్రజలు విముఖులై యున్నారని సూచించుచున్నది. కాందిశీకులకు పునరావాసములను కాంగ్రెసు ప్రభుత్వం చూపలేకపోయింది. దేశంలో హెచ్చుధరలను తగ్గించలేక పోయింది.

కమ్యూనిస్టుపార్టీ సంతోషం

శరత్‌బోసుగారి విజయమునకై సంతోషించుచు కలకత్తాలోని కమ్యూనిస్టుపార్టీ పెద్ద ఊరేగింపు జరిపెను ఊరేగింపులు జరుగరాదనెడి ఉత్తరువును ధిక్కరిస్తూ ఊరేగింపు జరిపిరి. పోలీసులు ఆటంకపరచలేదు. ఊరేగింపు ప్రశాంతంగానే జరిగింది.

కాశ్మీరులో అవహారం విషయమై ప్రతిష్టంభన

ఇండియా, పాకిస్తానులు కలిసి చర్చించే అవకాశం లేదట

న్యూఢిల్లీ, జూన్ 14. కాశ్మీరులో అవహారం విషయమై ఇండియా, పాకిస్తానులు కలిసి సంప్రతించుకొనే అవకాశం ఏమీ లేదని విశ్వసనీయ వర్గాల ద్వారా నేడు తెలియవచ్చింది.

ఐక్యరాజ్యసమితి కాశ్మీరు కమీషన్, అవహారం విషయమై ఒడంబడికకు వచ్చేందుకు ఉభయ ప్రభుత్వాలను సమావేశపరచడానికి ప్రయత్నించవచ్చునని ఈ మధ్య వార్తలు వెలువడ్డాయి.

8 రోజుల క్రితం ఇక్కడికివచ్చిన కమీషన్ సభ్యుడు ఆల్బ్రెడ్ లాజానో ఇంకా రెండుమూడురోజులు ఇక్కడ వుంటూడనుకొంటున్నారు.

అవహారం విషయమై కమీషన్ సూచించిన మరతులకు ఇండియాఇచ్చిన జవాబులోని అంశాలను స్పష్టీకరించు కోవడానికి లోజానో ఇక్కడికి వచ్చాడు. భారత ప్రభుత్వ విదేశ వ్యవహారాలశాఖ ప్రధాన కార్యదర్శి గిరిజా శంకర్ బాజ్‌పాయితో సంప్రతిస్తున్నాడు. ఇవ్వాళ వీరిరువురూ కలుసుకోలేదు కాని లోజానో శ్రీనగరం తిరిగి వెళ్లేదానికిముందు వీరిరువురు తిరిగి కలుసుకోవచ్చునని తెలుస్తున్నది. (ఆ. ప్రె)

జూపూడి పోలీస్ స్టేషన్‌పై కమ్యూనిస్టుల దాడి వివరాలు

నడుబ్రోలు, జూన్ 8: మొన్న నిక్కడి పోలీస్ స్టేషన్‌పై కమ్యూనిస్టుల దాడికి గతము 19 వ తేదీ పగు వాకపౌర్ణమినాటి నుంచీ కమ్యూనిస్టులు వ్యవసాయ కూలీల కోరికలంటూ నినాదాలూ, ప్రదర్శనాలూ జరుపుటయే. వ్యవసాయకూలి ఒక్కొక్కనికి సాలుకు 20 బస్తాల ధాన్యం కూలిగా ఇవ్వాలని వారి నినాదం. 11 వ తేదీన ఈ నినాదంచేస్తూ సుమారు 200 మంది కమ్యూనిస్టులు, కర్రలు, బరిసెలు, డెండాలతో ఒక ఊరేగింపుగా మునిఫలైమంచి, బయలువెరడీకి, బ్రాహ్మణకోడూరు, గోళ్ళమూడి గ్రామాలమీదుగా తమ ముఖ్యకేంద్రమయిన జూపూడిజేరి, అచ్చట పెద్ద ప్రదర్శనము జరిపారు. అక్కడ ఇటీవలే పెట్టబడిన పోలీసుస్టేషనులోని కొద్ది రిజర్వుపోలీసు దళముమీద కర్రలతోను రాళ్ళతోను దాడిజరిపారు. పోలీసులు కాల్పులు జరిపారు. సంఘర్షణలో పోలీసులకు గ్రామస్తులకు కూడా గాయాలు తగిలినవి.

యీ లోగా జిల్లాపోలీసు సూపరింటెండెంటు బి. కళ్యాణరావు, యిన్‌చార్జి జిల్లా మేజిస్ట్రేటు యి. రామానుజులుదాసు గార్లు స్పెషల్ బ్రాంచి యిన్స్పెక్టరు రెండు రిజర్వుదళములతో అచ్చటికి వెళ్ళారు. పాన్నూరు సబ్ మేజిస్ట్రేటు బి. వి. సుబ్బారావుగారు కూడా వెంటనే వెళ్ళారు పోలీసు బలాలనుచూచి దెబ్బలు తగిలిన తమవారిని యెత్తుకొని కమ్యూనిస్టులు పరారి అయినారు.

తుపాకి దెబ్బలవల్ల మరణించిన వారి శవ పంచాయతీ జరుపబడినది. యీతడు గుర్తింపబడలేదు, ఆ సాయంకాలానికి. పోలీసు డిప్యూటి సూపరింటెండెంటు బి. బి. కేణుగోపాల మొదలియారు సర్కిల్ యిన్స్పెక్టరు బి. సీతారామయ్యగారలు అక్కడికి వెళ్ళారు.

ఒంగోలు సబ్ కలెక్టరు ఎ కృష్ణస్వామి నాస్తరకా రేంజి పోలీసు డిప్యూటి యిన్స్పెక్టరు జనరలు పార్థసారథి అయ్యంగారు నిన్న అక్కడికి వెళ్లారు. పరిస్థితి అదుపులోనికి గొనిరాబడినది. రిజర్వు దళాలు కాపలా కాయుచున్నవి. యీ సందర్భంలో 54 మంది అరెస్టు చేయబడి యిచ్చటికి నిన్నటి దినం గొనిరాబడినారు. వీరినందరినిరిమాండునం దుంచారు. యింకా నాయకుల అన్వేషణ చురుకుగా జరుగుచున్నది.

ప్రభుత్వ రహస్యములు దాగుటలేదు

అసెంబ్లీలో మంత్రిగారి జవాబు

మదరాసు, జూన్ 14: మదరాసు సెక్రటేరియట్ అసోసియేషన్ వార్షిక సమావేశములో మే 8 తేదీన మాట్లాడుచు ప్రభుత్వ సమాచారములు అనధికారముగ బయటపడుటను గురించి చెప్పాను. అట్లు బోగట్టా బయటపడుటను పైకుండి క్రింది వరకు కూడ అరికట్టవలసి యున్నది. మంత్రివర్గ నిర్ణయము 15 నిమిషములలో చర్చించబడు గూడ జరుగుచున్నది. నాకు తెలియక పూర్వమే నావద్దకు వచ్చువారు ఫలానా ఫైలు నావద్దయున్నదని చెపుతున్నారు. ఇది జరుగకూడదు అనికూడ చెప్పినాను అని రజాఖాన్ ప్రశ్నకు నేడు మదరాసు అసెంబ్లీలో జవాబుఇచ్చిరి.

ప్రభుత్వోద్యోగులు ప్రభుత్వ సమాచారములు బయటపెట్టకూడదని నియమములున్నవని కూడ ఆయన అన్నారు.

కాస్మాపోలిటన్ క్లబ్‌లో మంత్రివర్గ నిర్ణయముపై చర్చించిన సంగతి మంత్రిగారికి తెలియునా అని రజాఖాన్ అడ్డగా చాలమంది మంత్రులు క్లబుసభ్యులుగారు నేను సభ్యుడనైనను తరచు వెళ్ళను అని మంత్రిగారు.

15 నిమిషాల్లో మంత్రివర్గ నిర్ణయము క్లబులో చర్చించబడుట ఎట్లు సంభవించినదో రజాఖాన్ తెలుపగోరగ అదేనాకు ఆశ్చర్యంగా వున్నదని మంత్రి జవాబు ఇచ్చిరి

ఒకవేళ సమాచారములు బయటపడుతున్నా మంత్రిగారి నోటితో చెప్పటం ఎందుకని హమీద్‌ఖాన్ అడ్డగా నేను ప్రచారం చేయలేదు. ప్రచారమునకు బాధ్యత పత్రికలది అని అన్నారు మంత్రిగారు.

మద్రాసు మంత్రుల విచారణ

(1-వ పేజీ తరువాయి)

తెలిపినని తెలియుచున్నది.

ప్రకాశంగారిపై ఆరోపణలు

శ్రీ ప్రకాశంగారిపైన వారిప్రభుత్వంపైన ఆరోపణలపై శ్రీ నూకల రాఘవయ్యగారు ఒక్కరే సంతకముచేసిన ఒక విజ్ఞప్తిని పంపించిరనీ అదిగూడా విచారించబడుననీ తెలియుచున్నది.

శంకర్రావుదేవ్‌తో శ్రీ నాడార్ సంభాషణ

మద్రాసు మంత్రులపై గల ఆరోపణల పరిశీలన సందర్భంలో తమిళనాడు కాంగ్రెసు అధ్యక్షులు కామరాజ నాడార్ శ్రీ శంకర్రావ్ దేవ్‌తో ఇవ్వాళ కొంతసేపు సంభాషించారు.

ఆయన వెళ్లిన తరువాత సెక్రటేరియెట్ అధికారి ఒకరు ఫిర్యాదులకు సంబంధించిన అధికార పత్రాలను తీసుకు వచ్చి శంకర్రావు దేవ్‌ను దర్శించారు.

(శంకర్రావ్ దేవ్‌గారి విచారణ విషయమై చేసిన ప్రకటన విడిగా 5 వ పేజీలో ప్రకటింప బడింది)

ఆరోపణల విచారణ

చెన్నపట్నం, జూన్ 14 మంత్రులపై ఆరోపణలగూర్చి విచారణ ప్రారంభించిన అఖిలభారత కాంగ్రెస్ కార్యదర్శి శ్రీ శంకరరావు దేవుగారిని పత్రికా ప్రతినిధులు యీవాళ సాయంత్రం సంధించి విచారణయే ఘట్టంలోనున్నదని అడ్డగా యింకా ప్రారంభదశలోనే యున్నదని వ్యవహారము యేదైనా ఒకరూపము దాల్చుటకైనా కనీసం ఒకటి రెండు రోజులు పట్టునని యు దానిరిషయమై ఆతురత చూపుట అనవసరమనియు చెప్పిరి.

విచారణ యేదశలో నున్నదనే సంగతి తెలుసుకోవాలనే ఆతురత ప్రజలకుండుట సహజమని పత్రికలవారు చెప్పగా, ఫలితమును తెలుసుకొనవలెననే ఆశ యుండవచ్చునని విచారణ విషయములతో వారి కేమి ప్రసక్తి కలదనిరి.

మధ్యాహ్నం మాజీమంత్రి శ్రీ వేముల సూర్యనారాయణగారు శ్రీ దేవుగారిని కలసుకొని మాట్లాడిరి.

ఆ తరువాత శ్రీ కరంత్ శ్రీ కాళేశ్వరరావుగార్లు వారిని బురోకతూరి సంధించి అభియోగాంశములకు మంత్రులాపగిన సమాధానములను తమకు యివ్వవలెనని కోరినారని అందుకు శ్రీ దేవుగారు ఒప్పుకొన్నారని తెలుస్తున్నది.

శ్రీ శంకర్రావు దేవుగారు యీ సాయంత్రం పత్రికవార్కన్ మంత్రి శ్రీ యం. భక్తవత్సలంగారిని కలుసుకొని మాట్లాడవలరు.

కాంగ్రెస్ కార్యదర్శి తనతో సంభాషించుచున్న సమయమునకూడా రాష్ట్రం మీద నూలువడుకుటనే పనులు సాగించుచున్నారు.

సాయంత్రంవేళ శ్రీ మంతెన వెంకట్రాజు, శ్రీ నూకల కీరరాఘవయ్యగార్లు శాసనసభ్యులు కూడా శ్రీ దేవుగారిని సందర్శించి మాట్లాడిరి.

EDUCATIONAL

SIR C RAMALINGA REDDY COLLEGE, ELURU.
Re-opens on 27 6 1949
The College offers instruction in:
Part I English
Part II Telugu Sanskrit Urdu & Hindi.
Part III I Sc, (Intermediate Science)
a Mathematics, Physics & Chemistry
b Biology, Physics & Chemistry.
c Botany, Physics & Chemistry.
Part III I A (Intermediate Arts)
a Indian History, British History & Economics & Banking
b Indian History, British History & Advanced Telugu.
Results of 1949 March Examination,—
Total First classes 30 - Complete passes 52%
Passes in Part III. M, P C Group 80%
B P C Group 60%.
Histories 82%
Prospectus and application forms can be obtained by sending a self addressed and sufficiently stamped envelope.
Dated 10 6-1949. } D S Subrahmanyam, M. A, B Ed, Principal

తప్పిపోయెను

నా పెద్దకుమారుడు అరిపిరాల వెంకటనారాయణరావు, బి. ఏ., 15-4-49 నుంచి కనబడుటలేదు. భీమవరము ప్రకృతి ఆశ్రమములో చికిత్స పొందుచూ, మనోచాంచల్యముచేత ఎక్కడికో పోయెను. వాని వయస్సు 32 సంవత్సరములు. సన్నముగా పొడవుగా చామనచాయగా ఉండును. వాని జాడ తెలిసినవారు యీ క్రింది చిరునామాకు వ్రాయ ప్రార్థితులు.

గాంధీనగరం, కాకినాడ. } ఏ. వి. సుబ్బారావు, డి. ఇ. ఓ. (రిటైర్డు)

ఇస్లాం (తెలుగులో)

ఇస్లాం భావాశయ భక్తివిశ్వాసములు. ఖురాన్ మత రాజకీయములు, కల్మా, నమాజ్, రోజా, జకాత్, హజ్ మొదలు ప్రేతసంస్కార, ఆచారములవరకు, అరబ్బీ, పుస్తభాషలకు, సరి అయిన తెలుగులో విడివిడిగా అర్థాలతో తెలుపు ఉత్తమోత్తమ గ్రంథము. ప్రతి రు 1-0-0 పోస్టు ఖర్చులు రు 0-6-0

H. Md. BAIG,
CHIRALA P O GUNTUR Dt.

అతి పేరొందిన నాణ్యమగు అసలు వేపమానె సబ్బు. చర్మ వ్యాధులనుండి శరీరమును కాపాడి, చర్మమును ఆరోగ్యముగాను అందముగాను వుంచును.

శీఘ్ర పరిష్కారమునకు, సేవకు నిదర్శనము

నర్సాపూర్
7—6—1949

స్టర్లింగ్ జనరల్ ఇన్‌స్యూరెన్సు కంపెనీ లిమిటెడ్ వారికి
న్యూఢిల్లీ

అయ్యా,

గతించిన నా భార్య తాలూకు నెం 6411 రు జీవిత భీమా పట్టాయొక్క క్లెయిము పూర్తి పరిష్కారముక్రింద రు 4,741-7-0 లకు మీరు పంపిన చెక్కు చేరినదని కృతజ్ఞతా పూర్వక వందనములతో తెలుప సంతసించుచున్నాను.

కావలసిన కాగితములను నేను పంపిన రెండువారముల లోపుగనే, మీ కంపెనీవారు గావించిన శీఘ్ర పరిష్కారమునకు ఈ సందర్భమున, నా ఆశ్చర్యమును ప్రశంసను వెల్లడింప గోరుచున్నాను.

మీ విశ్వాసపాత్రురాలు,
(సం) పట్నాల చిట్టమ్మ,
లేటు పట్నాల బ్రహ్మంగారి భార్య,
నర్సాపూర్, పశ్చిమ గోదావరి జిల్లా.

స్టర్లింగ్ జనరల్ ఇన్‌స్యూరెన్సు కంపెనీ లిమిటెడ్.,

(హెడ్ ఆఫీసు: న్యూఢిల్లీ)

కంట్రోలింగ్ ఆఫీసు: 10 లింగిచెట్టివీధి, మద్రాసు 1.

విశాఖపట్టణము, తూర్పు పశ్చిమ గోదావరి జిల్లాలలో ఇన్‌స్పెక్టర్లుగాను, ఏజన్సీలుగాను, నియమింపబడుటకు, కొన్ని ఖాళీలుకలవు మరతులకు వ్రాసి తెలిసికొనండి

కే. ఎస్. రామమూర్తి, ఎం. ఏ.,
డిప్యూటీ జనరల్ మేనేజరు.

మీరు, మీ ఆశ్రితులు, రేపటి సంశయాస్పద సంఘటనల నుండి సంపూర్ణమైన రక్షణ పొందుటకు మీ ప్రస్తుత రాబడుల నుపయోగించండి. జీవిత భీమాలోని శ్రేష్ఠతకు 'ఓరియంటల్" ప్రసిద్ధమైన దగుటచేత, భారతదేశమున అంతటి పెద్ద బలిష్టమైన, జీవితభీమా కంపెనీలో ఒక పట్టా కలిగియుండుటకు మీరు గర్వింతురు.

అమలులోవున్న మొత్తపు భీమాలు రు 166,09,00,000 పైగా
నిధులు ... ... రు 48,66,00,000 పైగా

వ్యక్తుల అవసరముల కనువైన ఆకర్షణీయమగు స్కీములు మావద్ద గలవు మీ అవసరములకు తగిన పట్టాను గురించి మేము సలహా యివ్వగలము

వివరముల కొరకు వ్రాయండి బ్రాంచి సెక్రటరి,

ఓరియంటల్

గవర్నమెంటు సెక్యూరిటి లైఫ్ అస్యూరెన్సు కం., లి.

(1874 లో ఇండియాలో స్థాపితము)

"ఓరియంటల్ బిల్డింగ్సు," ఆర్మీనియన్ వీధి, జి. టి. మదరాసు.
లేదా బ్రాంచి సెక్రటరి, మెయిన్ రోడ్, విశాఖపట్టణము.
ఇండియా అంతటా ఏజంట్లుగలరు హెడ్డాఫీసు: బొంబాయి.

పాత్రుడుగారి బాలసంజీవిని (Regd)

పిల్లల లివర్ అండ్ స్ప్లీన్ వ్యాధులను నివారించును.

డాక్టరు పిల్లాపాపయ్యపాత్రుడు అండ్ బ్రదర్స్

11, దక్షిణ మాడవీధి, మైలాపూరు, మదరాసు.

కుంభకోణము బ్రాంచి: 7, పారంగపాణి కోవిల తూర్పువీధి,
తిరుచినాపల్లి బ్రాంచి: 15 పుగలియపిళ్లైవీధి, తెప్పకుళం PO

"స్టేన్స్" అనే పేరులోనే మంచి తేయాకుయొక్క గ్యారంటీ తనము ఇమిడియున్నది

Stanes

అమిత ప్రీతితోగూడిన స్టేన్సు ఆరెంజి పెకో తేయాకు 1, ½, ¼ పౌనుల ప్యాకెట్లలోనున్నూ 5 పౌనుల పెట్టెలోనున్నూ దొరకును

1 పౌను ప్యాకెట్లలో దొరకు స్టేన్సు వారి ప్రత్యేకముగా తయారు జేయబడిన తేయాకు గూడ రుచియునూ గుణమునున్నూ ప్రాధాన్యముగా కొద్ది ఏనులలో అధికముగా ప్రసిద్ధిచెందుచున్నది

యునైటెడ్ కాఫీ సప్లయి కంపెనీ, లిమిటెడ్

(మేనేజింగ్ ఏజెంట్లు టి స్టేన్స్ అండ్ కో, లిమిటెడ్, కోయంబత్తూరు)

బ్యాంక్ ఆఫ్ బరోడా, లిమిటెడ్.

(స్థాపితము: 1908)

పవిత్రవహించిన, గయక్వార్ మహారాజావారి ఆదరణక్రిందను, కోర్టాటుక్రిందను బరోడాలో స్థాపించబడినది సభ్యులబాధ్యత పరిమితము

అనుమతిపొందిన మూలధనం రు 2 40 00 000 | చెల్లింపబడిన మూలధనము రు 1 00 00 000
జారీచేసి, చందాచేసిన మూలధనం రు 2 00 00 000 | రిజర్వు నిధి రు 1 05 00 000

హెడ్ ఆఫీసు: బరోడా

మద్రాసు బ్రాంచి: 8, ఎజ్జిబాలు చెట్టివీధి, జి. టి. ఫోన్ 2675
కోయంబత్తూరు బ్రాంచి. 55, పెద్ద బజారు వీధి, ఫోన్ 280

భారతదేశమున అన్ని కేంద్రములలో, బ్రాంచీలు, ఏజెన్సీలు ఉన్నవి
అన్నిరకముల దేశీయ-విదేశీయ బ్యాంకింగువ్యాపారంచేయబడును అంగీకరింపబడిన కాలదార్లకు స్టర్లింగ్ డాలర్ క్రెడిట్లు యేర్పాటుచేయబడును విదేశ బిల్లుల వ్యాపారము చేయబడును ఇండోరు, మో. ప్రదేశాలమీద డ్రాఫ్టులకుఇతర వ్యాపారములకు సౌకర్యములు ఈ బ్యాంకువారు ఏర్పాటు చేసియున్నారు

కల్లూరి గోపాలరావు, మద్రాసు బ్రాంచి మేనేజరు
డబ్ల్యు జి గ్రౌండ్ వాటర్, జనరల్ మేనేజరు

ONE SPECTACLES FREE WITH EACH WATCH

HIGH CLASS SWISS WATCHES, EACH GUARANTED 3 YEARS

Bright Chrome case	16/14	Also Rect or Curved		Gold Cap Pen (as Parker	
do Superior	18/8	5J Chrome case	38/	51 Model)	18/8
do Golden case	20/8	do Rolled Gold	48/	Swan No 1	18/8
do Centre second	22/8	15J Chrome Case	65/	Rajapen	8/8
15, Chrome case	35/	do Rolled Gold	78/	do Gold Nib	8/8

MODEL PEN SUPPLIERS. P.BOX No.6772 (CALCUTTA)

'తినుబండారములపై పన్ను విధించుట సబబుకాదు'

వస్తువిక్రయపన్ను చట్టసవరణ ప్రతిపాదనపై మద్రాసు ఎసెంబ్లీలో సభ్యుల విమర్శ

మదరాసు, జూన్ 14 నేడు అసెంబ్లీ సమావేశములో ప్రశ్నోత్తరముల అనంతరము 1989 సం॥పు విక్రయపు పన్నుచట్టం సవరణ బిల్లుపై చర్చ జరిగెను.

హమీద్ ఖాన్ బిల్లుపై మాట్లాడుచు ఈ బిల్లును ప్రతిఘటించుచున్నామనిరి

కె భాష్యంగార, హోటలు వస్తువులపై పన్ను విధించుటవల్ల, ఆదరకేముడిపదార్థాలపై పన్ను విధించినందున వాటిని వండి వడ్డించిన తరువాత మరల యీ పన్ను వర్తింపజేసి, రెండుసార్లు ఒకే వస్తువులపై పన్ను విధించినట్లగును గావున, ఈ మీ చట్టమును ఎంతమాత్రం అంగీకరింపజాలమనిరి రబ్బరుపై తప్ప తక్కిన వస్తువులన్నింటినీ యీ పన్ను నుండి మినహాయించాలని సూచించిరి

సి ఎం కొత్తారిగారు, యీ పన్ను వలన ప్రజల జీవితావసరం పెరుగునుగావున విధింపగూడదనిరి బీగం హమీద్దీన్ గారు గూడ అట్టి అభిప్రాయమునే తెల్పిరి

ఎం. జి సదేశ చెట్టిగారు ఇపుడు విధించుచున్న సేల్సుటాక్సు సరిగా లూర్తిగ వసూలు చేసినచో తగినంత డబ్బు వచ్చును క్రొత్త వస్తువులపై వసూలుచేయ నక్కరలేదనిరి. పైగా హోటలు వస్తువులపై పన్ను విధించిన వస్తువుల ధరలు పెరిగి హోటలు యజమానులకు లాభించును గాని ప్రభుత్వానికి పన్ను డబ్బు ముట్టదనిరి ఖాదీరుగారు కూడ పన్నుకి ప్రతికూలంగా ప్రసంగించిన పిమ్మట సభ ఫలహారములకు లేచెను,

అసెంబ్లీ ఫలహారానంతరం నేడు సమావేశమయినపుడు చిన్న ఖాదీరుగారు వస్తువిక్రయంపన్ను పెంచుటను నిరసించుచు, ఆర్థికమంత్రిగారి విధానం పేదవారిని ఎక్కువగ పీడించుటగ నుందనిరి వ్యవసాయ రాబడి పన్ను, నూపరుటాక్సులు విధిస్తామని స్పీయు అని విడచి కాఫీ హోటళ్లపయిని పప్పులపైని పన్ను విధించుచున్నారనిరి పన్నులకు హద్దుండాలి కాలిస్టీ కొన్ని పన్నులు ప్రభుత్వం వారి తగ్గించకోవాలనిరి

మునుస్వామి పిళ్లగారు, కాఫీ, టీల పైని గూడ పన్ను విధించినచో యితర దేశాల మార్కెటుల ధరలుగూడ తారుమారగునని

రజబాలుగారు, పన్నులు కాస్త పెంచినా వస్తువులు ధరలు విపరీతంగా పెంచేస్తారు కనుక ప్రజలకు చాల కష్టంగా నుండునని మిరపకాయలు, కొబ్బరి పదిలిపెట్టి మంత్రిగారు తెలివిగా ప్రవర్తించిరి మిరపకాయలు ఆంధ్రులవి, కొబ్బరి మళయాళంవారివి, అరటి పండు అరవవారివి. అయినందున అందరిని సంతృప్తి పరచదలచిరి ఈ పన్నులను ఎదిరించుచుకాంగ్రెసుపార్టీ సభ్యులు, ఓటు చేసినపుడు అంగీకరించడం సబబుగా లేదనిరి ఈ పన్ను విధించుటకు ఇది సమయము కాదనిరి. పన్ను పెంచుటవలన రాబడి హెచ్చునను కోరాదు వ్యాపారం తగ్గి రాబడి తగ్గవచ్చని హెచ్చరించిరి

శ్రీ తె విశ్వనాథం గారు, పన్ను ఎక్కువ కావాలంటే యితర వస్తువులపై విధించవచ్చునుగాని, తినుబండారములపై విధించరాదనిరి వస్తువు లెక్కువ కొనగలిగినవారు ధనికులే గనుక వారి ఎక్కువ పన్నిస్తారు. పేదలను యీ పన్ను బాధించునదని ఆర్థికమంత్రిగారు వాదించవచ్చు కాని ఆహారవస్తువులపై పన్ను ఎంత విధించిన పేద లిచ్చుకొనవలే రనిరి ప్రభుత్వ రాబడి పెంచుటకు మోటారు వ్యాపారం మున్నగునవి ఎన్నో ప్రభుత్వమువారు గళం చేసుకొనవచ్చును తినుబండారాల పన్నుకు తాము ఎంతమాత్రం ఒప్పుకోలేమనిరి. లక్షలకొలది పైపూరవారు పట్నాలకు వచ్చి హోటల్సుపై ఆధారపడియుండురు వారని యిట్లు యిబ్బంది చేయరాదనిరి

ఫెర్నాండెజ్ గారు బిల్లుసమర్థించిరి వెన్నెలకంటి రాఘవయ్యగారు తిక్కవ పన్నులు ఎక్కువకోర్కెలు అనునినాదము తమది కాదనియు, ప్రజలమనస్సును గమనించుట అవసరమనిరి శ్రీ గ[illegible] గారు [illegible] సింహముల [illegible] వారిఊసువత్తిరాదని అమ్మన్నరాజాగారు అసమ్మతి తెలిపి తిరు వాళ్లపోతు మానమలను రాఘవయ్యగారు తెల్పిరి

ఎస్ ఎస్ రవాచారిగారు లోటు వచ్చినపుడు, ఒక్కదెబ్బతో ఎక్కువ పన్ను వేసి భర్తీ చేయుటలేనిరి ఎల్ సి ఏ యస్ గారు కొత్తపన్నులవల్ల సామాన్యస్థితి, పేదవాడిస్థితి మరీ అధ్వాన్నమౌతుందనిరి ఇట్టిపన్నులు వేసినచో గాంధీత్వమునకు సమాధికట్టి టయి కమ్యునిజమునకు తప్పదనిరి నాగరాజ [illegible] నిత్యావసరములపై పన్ను [illegible] తగదనియు, ఈ రితిన చూచిన పేదవారి కుండలపైకూడా పన్ను వచ్చునేమో నని భయముగా ఉన్నదనిరి

మహమ్మద్ ఇస్మయిల్ (కాకినాడ) గారు కొత్తపన్ను విధానము విమర్శారితమై ఉన్నదనిరి ఆర్థికమంత్రిగారికి ఆర్థికశాస్త్రాలు సరిగ తెలియక యిట్టి జిమ్మలు తీయుచు చేయుచున్నారనిరి

ఆ కాశీశ్వరరావుగార, యీ చట్టాన్ని ఎదిరించవలసినదంకుకు విచారిస్తున్నాననిరి వెనక రాజాజీ విధించిన సేల్సుటాక్సుమ బలపరిచినా, యిప్పుడు తనని యాజకర్తం అభిప్రాయం తెలుసుకొన్నందున దాన్ని పెంచుటకు ఎంతమాత్రం అంగీకరించ లేననిరి ఇప్పుడున్నపన్ను సరిగా వసూలుచేయట్లు చూడాలనిరి పన్నుకి ప్రతికూలంగా ఓటు చేయజాలననిరి

ఆర్ సుబ్బయ్యరుగారునూ పన్నుకి ప్రతికూలంగా మాట్లాడిరి ఈపన్ను విధించినా యీ పాలనకు మాత్రం విధించి పేదలకు చేయరాదనిరి ఇట్లాంటి పన్నుల వల్ల ప్రభుత్వం మాటబడుచున్నదని, ఏ బస్సుస్టాండులో చూసినా, హోటలులో చూసినా ప్రభుత్వాన్ని నిందించుచున్నారనిరి

శ్రీ లింగిరాజుగారు, కొరడాపు భయపడే యీ చట్టాన్ని బలపరచాలికాని, ఎవరూ మనస్ఫూర్తిగ బలపరచలేరనిరి పుల్పులలో లేనెతుమెత్తెదలు గైకొన్నట్లు పన్ను వసూలుచేయాలని భారతీయ సూత్రాన్ని ఆర్థికమంత్రికి జ్ఞాపకం చేసిరి సూనె విత్తులపైనగూడ పన్ను తొలగించాని మిరపకాయలను మినహాయించినట్లే నువ్వులను మినహాయించాలనిరి పసుపు రంగుతో యీ ఎదురవచ్చిన కాంగ్రెసు మంత్రి వర్గం పసుపుపై పన్ను విధించరాదనిరి

మంత్రిగారి జవాబు

ఆర్థిక మంత్రి గోపాలరెడ్డిగారు చర్చకు బదులు చెబుతూ వస్తువిక్రయం పన్ను 1989, 1947 తిరిగి యిప్పుడు శాసనసభలో చర్చింపబడిన దనిరి. భళ్ళులహాదం ఒకే మాదిరిగా నుంది కాని యిపుడు మద్యనిషేధంవల్ల పానవ్యాపారులయొక్క ఆర్థికస్థితి బాగున్నది 1949 సం॥లో ప్రతికూలసభ్యులు చేసిన పెదరింపులేమి నిజం కాలేదనిరి ఏ ప్రభుత్వమయినా పన్నులు విధించక అప్పుడు స్వాతంత్ర్యం యొక్క ఫలితం యిది ఉపయుక్తమగు కార్యాలయాలకు డబ్బుకావాలి కనుక క్రొత్తపన్నులు విధింపక తప్పదు. క్రొత్త పనులు ఖర్చులు చేయరాదని శాసనసభ్యులన్నచో క్రొత్తపన్నుల విధించుటగూడ మానగలననిరి కాని ప్రజలు ఎక్కువ సౌకర్యాలను ఆస్పత్రులు కాలేజీలు మున్నగునవి కోరెదరు అధిక పన్నులకు పెదరు ప్రజల అభిప్రాయం నే నెరుంగుదును

"జనవరినుండి యీ పన్నులగూర్చి చర్చించుచునే యున్నాము అకస్మాత్తుగా యిష్టం వచ్చినపుడు యిష్టం వచ్చినపన్ను విధిస్తున్నామనుట పొరబాటు సేల్సుటాక్సు కొనుగోలువంటిది కనుక చిరకు దానిపైనే ఆధారపడవలసివచ్చింది ఫిబ్రవరిలో సూచించిన పన్నులచట్టం విమర్శలను గమనించి మార్చితిమి నిరుడు 18 శాతం యీ పన్ను విధించితిమి అదివరకు 8 శాతం కనుక పన్నువసూలు సరిగాలేదనుటభావ్యం కాదు ప్రతి పన్ను వసూలులోను కొన్ని లోపాలుంటాయి కేంద్ర ప్రభుత్వం ఇంకంటాక్సు వసూలులో లోపాటులేవని ఎవరయినా చెప్పగలరా? ప్రతి పన్ను త్వరలో సవలు కోవలసి యుండును. ఇంకా కొన్ని ఇట్లే తగ్గిపోయినచో 18 శాతం రావు హోటల్బిల్లు కొద్ది అణాలుండును కనుక పన్నువసూలు చేయుటకష్టమంటున్నారు. అధ్వర్యుయిజమెంటు పన్ను వసూలైనచో పత్రికలను సేల్సుటాక్సునుండి మినహాయించవలసి యుండును పైరాష్ట్రాల ఎమతులపై సేల్సుటాక్సు వసూలుచేయరాదని కేంద్ర ప్రభుత్వం నిర్బంధించవచ్చు అందుచే [illegible] 100 [illegible] 1948 [illegible] 100 [illegible] 12 6 [illegible] 100 [illegible] 20 [illegible] చేసి ఒక గరిట చేబుచ్చుకొని చిన్నంగ్రామంలో కాఫీ హోటల్సు పెట్టినవారు పదేండ్లలో పన్ను చెల్లించు, సినిమాలు స్థాపించినంత ధనికులగుచున్నారు వారి లాభాలపై పన్ను విధించుట న్యాయంకాదు కాఫీ హోటళ్ళకు [illegible] పేదవారు, రయిస్తులు [illegible] ధరకు [illegible] హోటల్సు [illegible]

విక్రయపన్ను కేంద్రీకృతం చేయుట

మదరాసు, జూన్ 14 1947 సం॥లో ఇండియా ప్రభుత్వము విక్రయపన్నును కేంద్రము నిర్వహించి ఆదాయములు రాష్ట్రములకు పంచుట కూర్చిన ఒక ప్రతిపాదన అభిప్రాయముల నిమిత్తం రాష్ట్ర ప్రభుత్వములకు పంపినది విక్రయపన్ను ఒక్కటే ఆదాయము వచ్చే పన్ను అనీ ఈ పన్ను నిర్వహించి రాష్ట్ర ప్రభుత్వము వకే వుండరాదనీ ఈ ప్రభుత్వము జవాబు ఇచ్చినదని ఆర్థికమంత్రి శ్రీ గోపాలరెడ్డిగారు ఇవ్వాళ అసెంబ్లీలో రజాఖాన్ ప్రశ్నకు జవాబు ఇచ్చిరి

ఉపప్రశ్నలకు సమాధానమిచ్చుచు ఆర్థికమంత్రి సమావేశములో ఈవిషయం చర్చించబడినదనియు, వస్తువులు ఎమతి చేయుటపై విక్రయపన్ను కూడదని, పారిశ్రామిక ముడిపదార్థములపై విక్రయపన్ను వుండకూడదని సూచించిరి అని తెలిపిరి.

LEPROSY & LEUCODERMA

Acute or chronic partial or all over the body treated successfully by our safe world wide reputed herbal home treatment in four weeks Particulars on request Please Correspond in English

KAMALA WORKS, (A P)
Panchpota Bengal

కుష్ఠు * బొల్లి

వరాల మేహమచ్చలు, సెగ, సవాయివ్రణము, గ్యారంటీ చికిత్స క్యాటలాగు ఉచితం కవి రెడ్డి, ప్రొప్రయిటరు, వి రెడ్డి & కో, రిజిస్టర్డు) గోపాలపురం, తూ॥ గో॥ జిల్లా.

అందమైన డిజైనులలో 18 క్యారట్ రోల్డ్ గోల్డువగలు అమ్మబడును 10 ఏళ్ళ వ్రాతమూలక గ్యారంటీ మేకింగ్ చార్జి - పరితనము ఏ వర్గులకు వాడారలోగట్టాలకు వ్రాయుడు క్యాటలాగు ఏ తరము.

N KRISHNAPPAIA & Co
Jewellers Kalis Rast Mangalore (S I

How fresh I feel!

హాయి దనము పొందుటకు, ఉజ్జ్వలమైన చర్మ ఆరోగ్యమును కలిగి యుండుటకు మలబార్ లిండా శ్రేష్ఠమైంది అందులో శుద్ధమైన క్రొత్త వేపనూనె కలిసియున్నది

FAS 461

VEGETABLE SOAP WORKS, CALICUT

PROPRIETORS SAIT N P & Co., Ltd
CALICUT BOMBAY 2 MADRAS 1



పౌరధర్మ పరిజ్ఞానం అత్యవసరంగా కావాలి

భారతదేశపు రైల్వేలు

భారతజాతి సంపద - వాటి అభ్యుదయం ఈ పౌరధర్మపరిజ్ఞానంపైనే ఆధారపడి ఉంది

పౌరధర్మ పరిజ్ఞానం సుస్థిరమైన సమిష్టి జీవితానికి అతి ముఖ్యం. దేశంయొక్క సమిష్టి జీవితానికి రైల్వేలు అతి ముఖ్యం. నేడు మన రైల్వేలకు తగినంత సాధనసంపత్తి లేదు. రెండవ ప్రపంచ యుద్ధంలో ఇవి తాహతుకు మించిన తాకిడి తినిఉన్నవి. అరిగిపోయిన సామాన్లకు బదులు కొత్తవిగాని, అవసరపుభాగాలుకాని కావలసిన వెంటనే వీటికి నేడు లభించటం లేదు. అయినప్పటికీ యుద్ధానికి పూర్వం ఉండిన ఆ పెట్టెలతోనే అప్పటికన్న ఇప్పుడు దాదాపు మూడురెట్లు ఎక్కువగా ప్రయాణీకులను చేరవేస్తున్నవి. సరుకులుకూడ అధికంగా రవాణా చేస్తున్నవి. అవసరంగా జరగవలసిన పునర్నిర్మాణం దురదృష్టవశాత్తు ఆలస్యమౌతున్నది. ఇన్ని ఇబ్బందులతో పనిచేస్తుండటంవల్ల కొన్నిలోపాలు కలుగుతున్నవి. అసౌకర్యం చికాకు కలిగిస్తుంది. విమర్శ తరుచు నిర్మాణాత్మకంగా ఉండదు.

టికెట్టు లేకుండా ప్రయాణం చెయ్యటం ప్రబలంగా ఉంది. ఇందువల్ల రైల్వేలకు చాల నష్టం కలుగుతోంది. రైళ్ళలో జనసమ్మర్దం మరింత ఎక్కువౌతోంది. చట్టధిక్కరణ తత్వం పెరుగుతోంది.

ఎక్కుడు ఎల్లలమీద ప్రయాణం చెయ్యటం ప్రమాదకరం, సరుచు ప్రాణనష్టానికి కారణం. ఒకసారి హెచ్చరించిన తర్వాత కూడ ఇది సాగించేవారు శిక్షాపాత్రులు.

రైలుపెట్టెలలో దుండగం వల్ల ఫిట్టింగులు లేవనీ, కుషన్లు కోసివేసి ఉన్నవనీ ఫిర్యాదులు వస్తున్నవి. ప్రత్యేకించి సబర్బన్ బండ్లలో ఈ దుండగం ఎక్కువగా వుంది.

లంచగొండితనం లంచం ఇచ్చి పుచ్చుకొనేవా ళ్ళిద్దరితో కూడినది లంచం పుచ్చుకొనేవాడి నరికట్టేందుకు రైల్వేలు పూనుకొని ఉన్నవి అయితే, ఇచ్చేవాడి మాటో?

ప్రకటించినది

యం. యస్. యం. అండ్ యస్. ఐ. రైల్వేల పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసరు.

నర్సు హార్వేస్ మిక్చర్ వల్ల
బిడ్డలకు నిద్రపట్టి
అలసిన తల్లులకు సేదదీరును

వాడి పరీక్షింపబడిన యీ చికిత్స 70 ఏండ్ల పైగా నుండి బ్రిటిష్ బిడ్డతల్లులచే నుపయోగింపబడుచున్నది. నర్సు హార్వేస్ మిక్చర్ బిడ్డలలోని అమ్లమును. సమపరచును. కడుపు ప్రేగుల జబ్బులను తొలగించును. ఈ విధంగా వారికి హాయిగా నిద్రపట్టించి ఆరోగ్యమును పెంపొందించును నర్సుహార్వేస్ నిరపాయమైనది. పుట్టినప్పటినుండి బిడ్డలకు వాడవచ్చును.

బిడ్డల ఉత్తమమైన మిత్రమగు—నర్సుహార్వేస్ మిక్చర్‌కొరకు మీ మందుల దుకాణములో అడగండి.

హోల్‌సాలు ప్రాపరయిటర్లు: ఓ. స్ట్రూటన్ అండ్ కంపెనీ, లిమిటెడ్., ఇంగ్లండ్ దొరకుచోటు:

దాదా అండ్ కంపెనీ,
86 సైదాపేట్ నాయక్ వీధి, పి. టి. మద్రాసు.

ప్రకటన

సాగర్ టాకీస్ — మద్రాసు

(సిటీలో ఉత్తమమైన సౌండ్ గల థియేటరు)

ఆధునికమైన మైక్రోఫోనిక్ సౌండ్ సిస్టం అమర్చబడి యిపుడు క్రొత్త మేనేజిమెంటు క్రింద, "అయినా" పిక్చర్సు వారి గోల్డన్ జూబిలీ చిత్రము

గ్రహస్తి

ప్రదర్శించుచున్నారు. తప్పక చూడవలసిన చిత్రం.

ఆమ్లమును నివారించుడు.

మెగ్నీషియా క్రీమ్

బెంగాల్ కెమికల్ వారి మిల్కు ఆఫ్ మెగ్నీషియా ఆమ్లమును సరిచేయును.
కడుపులో వాతాధిక్యమును తొలగించును.
సుఖవిరేచనకారిగా పనిచేయును.
జీర్ణకోశమునకు తోడ్పడును.

బెంగాల్ కెమికల్
కలకత్తా :: బొంబాయి.

ఏజెంట్లు ఎన్. దేశాయ్ గౌండర్ అండ్ కో, 41, బందరు వీధి, మద్రాసు.



Edited Printed & Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press No. 7, Thambu Chetty St., G. T. Madras.

క్రిమినలు కేసుల అపీళ్లు సుప్రీము కోర్టు అధికారాలు

రాజ్యాంగ పరిషత్తులో చర్చ

న్యూఢిల్లీ, జూన్ 14: నేడు రాజ్యాంగ పరిషత్తువారు క్రిమినలు కేసుల అపీళ్ళ విషయమై సుప్రీముకోర్టు అధికారాలకు సంబంధించిన ఒక కొత్త సూత్రాన్ని చర్చించారు. 111వ సూత్రం తరువాతి చేర్పుగలందులకు ఈ కొత్త సూత్రాన్ని డా. అంబేద్కరు ప్రతిపాదించారు.

కిందికోర్టులో కొట్టివేయబడిన కేసులో హైకోర్టువారు ముద్దాయికి మరణదండ విధించినా, కిందికోర్టులో నడిచే కేసును హైకోర్టు స్వయంగా విచారణకు తీసుకొని మరణ దండన విధించినా, కేసు అప్పీలుకు అర్హమైనదని హైకోర్టు శిఫారసు చేసినా సుప్రీముకోర్టువారు అప్పీలు విచారణ జరపవచ్చునని 111వ సూత్రం చెబుతున్నది. న్యాయశాస్త్రంలో గల నిబంధనలను బట్టి హైకోర్టు చేసిన తీర్పు వివాదమైనా అప్పీళ్లు విచారించడానికి సుప్రీముకోర్టుకు పార్లమెంటు అధికారం ఇవ్వాలని కూడా అంబేద్కరు సవరణ చెబుతున్నది.

ఈ సవరణపై నాజిరుద్దీను అహ్మదు తన ప్రసంగం పూర్తిచేస్తూ, ప్రధాన న్యాయ నిర్ణయం సంబంధించిన కేసులూ, హైకోర్టుకు అప్పీలు చేసుకొనే అధికారం లేని కేసులూ, సివిలు క్రిమినలు విభేదనలకి దికి రాని, కోర్టు ధిక్కరణ వంటి కేసులూ, సుప్రీముకోర్టుకు అప్పీలు చేసుకొనే అధికారం ఉండాలనీ, అప్పీళ్ళకు హైకోర్టు వారి సర్టిఫికేటు ఉండడం చాలా మంచి పద్ధతి అనీ అన్నాడు

పండిట్ ఠాకూర్దాసు భార్గవ సవరణను బలపరుస్తూ, ప్రతి ముద్దాయికీ కూడా లేన కిన్వబడిన శిక్షపై అప్పీలు చేసుకొనే అవకాశం ఉండి తీరాలనీ, మరణశిక్ష విధించబడిన వారికి మాత్రమే అప్పీలు అధికారం ఉంటూ, యావజ్జీవకారాగార శిక్ష విధించబడినవారికీ, ఇతరులకూ సుప్రీముకోర్టుకు అప్పీలుచేసుకొనే అధికారం లేకపోవడం న్యాయంకాదనీ విమర్శించాడు.

పండిట్ లక్ష్మీకాంతమైత్రా సవరణను బలపరచి దాని అంతరార్థం వివరించాడు.

క్రిమినలు కేసుల అప్పీళ్లు హైకోర్టు దాటి వెళ్లనవసరంలేదనీ, సాక్షులను క్రాసుపరీక్ష చేయడానికి కావలసినంత అవకాశం ఉంటున్నదనీ, క్రిమినలు కేసుల అప్పీలు విచారణలు సుప్రీము కోర్టుకు తీసుకుపోనవసరంలేదనీ క్రిష్ణచంద్రశర్మా అన్నాడు.

అల్లాడి కృష్ణస్వామయ్య ఈ కింది విషయాలు సభవారి తెలియజేశాడు.

"111 వ సూత్రంలో మొదటి మరకు క్రి. ప్రో. కో. 411 ఎ క్లాజుకు తిగ్గుమా. రాజ్యాంగంలోని 112 వ సూత్రం ప్రకారం క్రిమినలు కేసులు సుప్రీము కోర్టుకు అప్పీలు చేసుకొన అనుమతించడానికి హైకోర్టులకు పూర్తి అధికారం ఉంది. కనుక 111 లో మూడవ మరకు వ్యర్థం. అదీకాక, క్రిమినలు కేసులలో అప్పీలు చేసే అధికారం సుప్రీము కోర్టుకుండడం గురించి భావి పార్లమెంటుకు వదలడం మంచిది. దీనిని రాజ్యాంగంలో చేర్చనవసరం లేదు"

అల్లాడి చేసిన పై సూచనతో ఏకీభవిస్తూ రాజబహదూర్ (సత్యనారాయణ) అప్పీలు చేసుకొనే అధికారం ఉన్న కొద్దీ దొంగ సాక్ష్యాలు సృష్టించే అవకాశం ఎక్కువని న్యాయం ఆలస్యంగా జరగడం న్యాయం జరగకపోవడంతో సమానమనీ అన్నాడు.

డా॥ బక్షీ టేక్చందు అంబేద్కరు సవరణను బలపరిచాడు.

చర్చకు అంబేద్కరు సమాధానం

చర్చకు సమాధానమిస్తూ డా॥ అంబేద్కరు ఈ కింది విషయాలు చెప్పారు:

"మరణ దండన విధించబడ్డ వాడికి అప్పీలు చేసుకొనే అవకాశం ఉండాలని క్రిమినలుప్రాసీజరుకోడు ఉద్ఘాటిస్తున్నది. మామూలు కాల తీర్పులలో ఈ అప్పీలు అవకాశం లేకుండా ఉంది. ఈ సవరణ సూత్రం ఆలోటు తీరుస్తుంది. క్రి. ప్రో. కో. 411 సెక్షను కింద అప్పీలు సర్టిఫికేటు ఇచ్చే అధికారం మద్రాసు, కలకత్తా, బొంబాయి హైకోర్టులకు మాత్రమే ఉంది. వీటికీ అధికారం లేకుండా చేయడమా, అన్ని హైకోర్టులకు ఇదే మాదిరి అధికారం ఇవ్వడమా అని ప్రశ్న. ఉన్న హక్కులు తీసివేయడం అక్రమం కనుక రెండవమార్గం అనుసరించ బడింది.

"ఈ సవరణవల్ల క్రిమినలు కేసుల అప్పీళ్ళతో సుప్రీము కోర్టుకు ఊపిరి సలపదని భయపడ నవసరంలేదు. అప్పీలు కున్న నిబంధనలు ఈపని జరుగ నివ్వవు. ముందు ముందు మరణదండన రద్దయితే ఈ సవరణ సూత్రంలోని మొదటి రెండు మరకులతో ప్రమేయం ఉండదు.

డా॥ అంబేద్కరు సవరణ నెగ్గింది.

జి. హెచ్. సుబ్బయ్యతో సంస్థాన కాంగ్రెస్ ఒడంబడిక

రామానందతీర్థ ప్రకటన

హైద్రాబాద్, జూన్ 13: —

"హైదరాబాదు సంస్థాన నిమ్నజాతి సమాఖ్య అధ్యక్షుడు జి. హెచ్. సుబ్బయ్యకు సంస్థాన కాంగ్రెస్‌కు మధ్య ఏ విధమైన ఒడంబడిక జరిగియుండలేదు ఈ విషయాన్ని ప్రజలే నిర్ధారణ చేసుకోవలసి యున్నది." అని సంస్థాన కాంగ్రెస్ అధ్యక్షులు స్వామి రామానందతీర్థ గారు, సుబ్బయ్యతో సంస్థాన కాంగ్రెసు ప్రజా పోరాటకాలంలో చేసుకొన్న ఒడంబడిక భగ్నం చేయబడిందని డా॥ జె. సూర్య చేసిన ప్రకటనపై పత్రికా ప్రతినిధులతో చెప్పారు.

డా॥ జె. సూర్య చేసిన ప్రకటన యిది.

సంస్థానంలో క్లిష్టపరిస్థితి కాలంలో సుబ్బయ్య సంపూర్ణ బాధ్యతాయుత ప్రభుత్వం కొరకు ఆందోళన చేసియుండెను. సంస్థాన కాంగ్రెస్ సంస్థానం బయట ఉండి పనిచేస్తున్నప్పుడు, జె. సూర్య, మున్షీతో సంప్రదించి అధిక సంఖ్యాకులు నిమ్నజాతులకు 20% స్థానాలిచ్చునట్లు 60: 40 సూత్రమును ఏర్పాటుచేసియుండెను. ఆయన సుబ్బయ్య, స్వామి రామానందతీర్థ సమావేశమగుటకు ఏర్పాటు చేసెను. పోరాట కాలమంతా వారు అప్పుడు తాము చేసుకొన్న నిర్ణయానికి అంటిపెట్టుకొని ఉన్నారు.

ఈ విషయాన్ని సంస్థాన కాంగ్రెస్ కార్యాచరణ సంఘానికి జె. సూర్య తెలియజేయగా సుబ్బయ్యను మద్రాసు పంపలసిందిగా సంఘం ఆయనకు తెలియజేసెను. ఈచర్య సంపూర్ణంగా ఆమోదించబడింది. కాశీరంజ్వీ వెంకట్రావు కలుపుకొంటుండగా, కార్యాచరణ సంఘం సుబ్బయ్యను కూడ గట్టుకొన్నది. పోలీసుచర్య అనంతరం వెంకట్రావు పడిపోయినప్పుడు నిమ్నజాతుల సంఘంవారు దిక్కులేనివారైపోయారు. వారు తమ సంఘాన్ని రద్దుచేసి సుబ్బయ్య అధ్యక్షుడుగానున్న నిమ్నజాతి సమాఖ్యలో చేరుటకు ప్రయత్నించగా సుబ్బయ్య అందుకు నిరాకరించెను. తర్వాత వారు నిమ్నజాతి సమితిని ఏర్పాటు చేసుకొన్నారు. స్వామీ రామానందతీర్థగారు యిటీవలనే దీనిని మిత్రసంస్థగా ప్రకటించారు. కొన్ని ఓట్లకొరకు సంస్థాన కాంగ్రెస్ యీవిధంగా ప్రవర్తిస్తుందని ఎప్పుడూ అనుకోలేదు. ఈవిధంగా స్వామి రామానందతీర్థ సుబ్బయ్యతో చేసుకొన్న ఒడంబడికను తుడిచివేశాడు.

కొడంగల్లు తాలూకాపై కన్నడిగల కన్ను

కొడంగలు, జూను 10: స్వామి రామానందతీర్థ, జమలాపురం కేశవరావు, బూర్గుల రామకృష్ణరావు, డా॥ చెన్నారెడ్డి, ఫజ్లేర్ల హనుమంతరావుగారలు, మహాబూబు నగరము జిల్లా పర్యటనలో, నిన్న పర్గి, కొడంగల్లు గ్రామములను దర్శించి, బహిరంగసభలలో ఉపన్యసించిరి.

కొడంగల్లు తాలూకాను సుబ్బర్గా జిల్లా కాంగ్రెసు అధ్యక్షుడు క్రింద ఉంచవలెనని, కర్ణాటక ప్రాంతీయులు ప్రకటించిన కోర్కె విషయమై స్వామీజీ నడుగగా, "స్టేట్ కాంగ్రెసు కార్యవర్గ సమావేశములో ఈ సమస్య త్వరలో చర్చింపబడును." అని సమాధానమిచ్చిరి.

తరువాత నాయకులు హైదరాబాదుకు వెళ్లిపోయిరి

హైదరాబాద్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి

ఆర్. ఎస్. నాయక్ నియామకం

హైదరాబాద్, జూన్ 14: హైదరాబాదు హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా, ప్రభుత్వం ఆర్. యస్. నాయక్ గారిని నియమించింది.

బొగ్గుగని కనివారల స్థితిగతులు

సంస్థానంలోని బొగ్గుగని కనివారల స్థితిగతులను విచారించడానికి నియమింపబడిన సంఘం నివేదిక తయారుచేసి ప్రభుత్వానికి సమర్పించింది ఈ నివేదిక త్వరలో ప్రకటితమవుతుందని తెలిసింది

గత 6 మాసాలలో, సంస్థానంలో 17 పెద్ద సమ్మెలు జరిగాయి. ఇందులో 10 బట్టల పరిశ్రమలకు సంబంధించినవి. 29,973 మంది కార్మికులు పాల్గొన్నారు. 4,34,000 రూపాయలు వృథా అయినవి

[illegible] నుండి 50 శాతం పన్నుల నివ్వడం ఎయిమతి చేయడానికి ప్రభుత్వం అనుమతించ నిశ్చయించింది.

బీబీనగర్ వంతెనవద్ద 14 మంది కమ్యూనిస్టుల అరెస్టు

బ్రెన్‌గన్, రైఫిళ్ళు పట్టుబడుట

హైదరాబాద్, జూన్ 14; ఇక్కడికి 20 మైళ్ళలోవున్న బీబీనగర్ వంతెన వద్ద నిన్న 14 మంది కమ్యూనిస్టులు అరెస్టు చేయబడ్డారు వారి వద్ద ఒక బ్రెన్‌గన్, కొన్ని 308 రైఫిళ్ళు పట్టుబడ్డాయి.

డోర్నకల్‌లో జూన్ 1-న కమ్యూనిస్టు ఏజెంటు అని చెప్పబడే సంజీవరావు అరెస్టుచేయబడినట్లు ఖమ్మంమెట్టు నుంచి తెలియవచ్చిందని యు. ప్రె. వార్త. శివలింగం అనేవానిని కమ్యూనిస్టు అనే అనుమానంమీద డిటెయిన్ చేసి, తర్వాత వదిలిపెట్టగా, అతడు చాలా సత్యలుచేసి పరారైనట్లు తెలిసింది.

కమిటీల ఎన్నికలకు ప్రతిపాదన

చెన్నపట్నం, జూన్ 12: ప్రశ్నల కాలానంతరము స్పీకరు శివషణ్ముగం పిళ్లైగారు స్పీకరుస్థానమున లేని పక్షమున బేగం అమీరుద్దీన్, అన్సారీ, శ్రీ రాజమన్నారుచెట్టి, కందస్వామిపిళ్లైగారలు ఆస్థానమునలంక రించుటకు క్రమమును నిర్ణయించితిమని తెలిపిరి.

పబ్లిక్ కమిటీకి ఆర్గురు సభ్యులను ఎన్నుకొనవలెనను సభా నాయకుని ప్రతిపాదనపై పి. వెంకటేశన్‌గారు సభ్యులకు చల్లని పానీయములు కావలెనన్న దొరకకున్నవనియు, సభ్యులకు కావలసిన సౌకర్యములు లేకున్నవనియు ఇట్టి కమిటీల్ల ప్రయోజనము లేదనిరి. ఆర్. వి. స్వామినాథన్ బాచిలర్ గారలు కమిటీ ఎక్కువ ప్రయోజనకరముగా ఉండవలెననిరి. గోపాలరెడ్డిగారు అది ప్రయోజనకరమునట్లు చూడవలెననిరి.

ఎన్. ఐ. రైల్వే స్థానిక సలహా సంఘమున ప్రధానిస్థానే ఒకరిని ఎన్నుకొనవలెనని గౌ॥ భక్తవత్సలంగారు ప్రతిపాదించిరి. రజాఖాన్‌గారు ప్రతిపక్షమునకు ఎందువా అవకాశములేకున్నదనియు, అధికారములో ఉన్న వర్గము వారే స్థానములన్నియు తీసుకొనుచున్నారనియు తెలిపిరి. వేంకటేశన్‌గారు "ఇంత పెద్ద ప్రతిపక్షము ఉండగా" అని అనగా కాంగ్రెసు శాసనసభ్యులు అవహేళనగా నవ్విరి. ఇందుకు నవ్వ పనిలేదనియు ప్రతిపక్షము ఉన్నవా లేదా అని బల్ల గుద్ది వేంకటేశన్‌గారు అడిగి ప్రతిపక్షమును చూచి గేలిచేయుట తగదనిరి. ఈకమిటీలకు దరఖాస్తుల గడువును స్పీకరు తీర్మానించిరి.

మద్రాసు ప్రతిభిల్వల సేకరణబిల్లు సెలక్టుకమిటీలో సభ్యునిగా ఎ. బి. పెట్టిగారిని నియమించుట సభవారంగీకరించిరి.

మద్రాసు విద్యాసంస్థల నిమిత్తం ఆస్తి సేకరణబిల్లు సెలెక్టుకమిటీ సభ్యుల సంఖ్య 17 కు పెంచుటకు మానవమీనన్‌గారిని సభ్యునిగా చేయుటకు సభానాయకులు ప్రతిపాదించిరి. బేగం అమీరుద్దీన్‌గారు కొత్త విద్యామంత్రి వచ్చినందున విద్యా విధానము పునః వివరింప బడవలెననిరి.

అదంతయూ బిల్లును ఉపసంహరించు విషయముగూడా సెలెక్టుకమిటీ వారు నిర్ణయించవచ్చునని సభానాయకులు చెప్పిరి. ప్రతి నెలా ఒకరికి ఒక శాఖ మార్చుచున్నారనియు, ఒకసారి పెట్టిగారు విద్యామంత్రి అన్నారనియు, నేడు మాధవమీనన్‌గారు అనుచున్నారనియు, ఇది ఖాయమా అనియు, వచ్చే నెల మరల సెలెక్టుకమిటీ సభ్యులను మార్చరుగదాఅని రజాఖాన్‌గారు అనిరి. సభానాయకులు శాఖలు మారినపుడు ఇది తప్పదనిరి. ప్రతిపాదకుల తీర్మానము ఆమోదింపబడెను.

మద్రాసు గిడ్డంగుల బిల్లు సెలెక్టుకమిటీ సభ్యుల సంఖ్య 16-నకు పెంచుచునూ పెరుమాళ్ స్వామి రెడ్డిగారిని కమిటీలో ఒక సభ్యునిగను నియమించుచూ సభవారు తీర్మానించిరి.

మహబూబ్ కాలేజి ప్రిన్సిపాలుకు అమెరికా ఆహ్వానం

సికందరాబాదులోని మహబూబు కాలేజి ప్రిన్సిపాలు, అఖిల భారత విద్యా సంఘాల ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి అయిన యం. యస్. కోటీశ్వరన్‌గారిని, అమెరికా జాతీయ విద్యా సంఘంవారు అక్కడి విద్యా విధానాలు పరిశీలించే నిమిత్తం ఆ దేశంలో 6 మాసాలు పర్యటించవలసిందిగా ఆహ్వానించారు కోటీశ్వరన్‌గారు ఆగస్టు 10 న పోతే ప్రాంతాల అమెరికా బయలుదేరుతారనీ పర్యటనలో కొలంబియా విశ్వవిద్యాలయాన్ని ప్రధాన కేంద్రంగా పెట్టుకొంటారనీ తెలిసింది

కుష్ఠు ★ బొల్లి

మా నూతన కేటలాగు ఉచితము!

రెడ్డి & కో., (రిజిస్టర్డ్)
గోపాలపురం. (తూ. గో. జిల్లా)
ఆంధ్ర, తమిళనాడు

మీకు విజ్ఞానాన్నీ వినోదాన్నీ ఇచ్చే
"అభిసారిక"

సచిత్ర విచిత్ర మాసపత్రిక, ఘనికొండ హనుమంతరావు సంపాదకత్వాన త్రివర్ణ ముఖచిత్రంతో జులైలో మొదటిసంచిక వెలువడుతుంది.
డెమ్మీ ఆక్టవో 80 పేజీలు, విడిప్రతి 8 అణాలు సాలుచందా రూ 5-8-0 6 నెలలకు రూ 3/- డిపాజిట్ కట్టగల సమర్థులైన ఏజంట్లు వెంటనే దరఖాస్తు చేయండి. వివరాలకు:
అభిసారిక కార్యాలయం, తెనాలి.

ONE MIRAJ SHAPE WRIST WATCH OF RS. 25/- FREE.

The Watches illustrated here are specially made to suit the Indian Climate. New Shipment. New Designs. All Swiss made. Each guaranteed 3 years.

960

Chrome Case	15/-	With Second	17/-
Golden Case	18/-	Centre Second	20/-
7Jewels "	28/-	Rolled Gold	35/-
15Jewels	48/-	Superior	55/-

961



Shockproof, Waterpoof, Non-Magnetic & Dustproof.

15Jewels Real lever	85/-	Rolled Gold	95/
17Jewels Real lever	90/-	Rolled Gold	105/-

962



5Jewels Chrome	30/-	Rolled Gold	36/
7Jewels "	35/-	Rolled Gold	48/
15Jewels "	54/-	Rolled Gold	65/

963



5Jewels Chrome	28/-	Rolled Gold	35/-
7Jewels Chrome	32/-	Rolled Gold	45/-
15Jewels Chrome	52/-	Rolled Gold	[illegible]

964



Chrome Case	22/-	With second	25/-
7J. Centre second	27/-	Gold Gilt	30/-

POCKET WATCH Rs. 20/-, 8 Jewels 30/-, Rolled Gold Case 40/-
ALARM TIME PIECE Rs. 15/-, Superior 18/-, Repeater 25/-

965



Ladies 7J. Chrome 42/- Rolled Gold 52/-
Ladies 15J. Chrome 52/- Rolled Rold 65/-
N.B. One Watch worth Rs. 25/- FREE to purchaser of any 3 watches at a time.
Packing & Postage extra.

PIONEER WATCH CO. Post Box No. 11428, Calcutta

జోధ్‌పూర్ కమర్షియల్ బ్యాంక్ లిమిటెడ్.

(జోధపూర్ సంస్థానములో ఇన్‌కార్పొరేటు చేయబడినది. పెంబర్డ్ బాధ్యత పరిమితమైనది)

హెడ్డాఫీసు: జోధపూర్. చేర్మన్: నారాయణ లాల్ బన్‌షీ లాల్

జారీచేసిన మూలధనం రు 1,00,00,000 | వెల్లింపబడిన మూలధనం రు 50,00,000
రిజర్వు ఫండు రు 5,00,000

సేవింగ్సు బ్యాంక్ అకౌంటు:— సేవింగ్సు బ్యాంకు అకౌంట్లమీద 5 రూపాయల బాకీమొత్తములో రు 20,000/-ల వరకు, రోజువారీ నిలవలమీద సాలుకు 1% వంతున గాని కనీసపు నెలసరి నిలవలమీద సాలుకు 1½% వంతున గాని, డిపాజిటర్ల యిష్టప్రకారము వడ్డీ యివ్వబడును. సరసమైన రేట్లలో కొద్దికాలములకు డిపాజిట్లు అంగీకరింపబడును. అన్నిరకముల బ్యాంకింగ్ వ్యాపారము చేయబడును.

మద్రాసు బ్రాంచి,
26, గోవిందప్ప నాయక్ స్ట్రీట్.
సికింద్రాబాద్ బ్రాంచి,
కింగ్స్‌వే, సికింద్రాబాద్ (డక్కన్)

సి. హెచ్. దివాన్జీ,
మేనేజరు

నియోసిడ్
సమస్త గృహకీటకాలనూ సంహరించును
DDT Very DDT